



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 123 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం | 12 | ఆదివారం | 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## బూడిద కుప్ప లాస్ ఏంజిలిస్



### హాలీవుడ్ అగ్నికి స్వాహా
### నిరాశ్రయులైన స్టార్ హీరోలు

**వాషింగ్టన్ :** ప్రపంచంలోనే మోస్ట్ ఎంటర్‌టైన్మెంట్ సిటీగా పేరున్న లాస్ ఏంజిలిస్ మంటల బారిన పడింది. దావానలం ఈ నగరాన్ని దహించివేస్తోంది. ఇప్పటివరకు 11 మంది సజీవదహనం అయ్యారు. మంటలు ఇంకా వ్యాప్తి చెందుతోండటం వల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. మంగళవారం నాడు ఈ మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి అగ్నికీలలు వ్యాపిస్తూనే

మిగతా 2లో..

## బీజేపీ రెండో జాబితా రిలీజ్



### ఆప్ మాజీ నేతకు టికెట్

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. తాజాగా, భారతీయ జనతా పార్టీ తన రెండో జాబితాను విడుదల చేసింది. శనివారం రాత్రి 29 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను బీజేపీ రిలీజ్ చేసింది. కాగా, శుక్రవారం

మిగతా 2లో..

## యూపీలో కుప్పకూలిన రైల్వే స్టేషన్



### శిథిలాల కింద 25 మంది ?

**కన్నౌజ్ :** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇవాళ అవాంఛనీయ ఘటన చోటు చేసుకుంది. రాష్ట్రంలోని కన్నౌజ్ రైల్వే స్టేషన్ రైల్వే స్టేషన్ ఆధునీకీరణ పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. ఈ రైల్వే స్టేషన్ లో కొత్తగా నిర్మిస్తున్న భవనం ఒకటి హఠాత్తుగా కుప్పకూలింది. దీంతో అక్కడ పనిచేస్తున్న

మిగతా 2లో..

# అదుగో.. బరి

## కాలుదువ్వుతున్న పందెంరాయుళ్లు

సిద్ధమవుతున్న కోడి పందేల బరులు

కాకినాడ రూరల్లో ఏర్పాట్లు ముమ్మరం..

జనసేన పార్టీ నేతలకు ఈసారి ప్రతిష్టాత్మకం

వారి ప్రాబల్య ప్రాంతాల్లోనే బరులు

జూద క్రీడలకూ ఎక్కడిక్కడ ఏర్పాట్లు.. హైకోర్టు హెచ్చరికలు బేఖాతరు



**కాకినాడ రూరల్, :** గత పక్షం రోజులుగా సాంప్రదాయ క్రీడలే ముద్దు.. జూధాలు వద్దు అంటూ ప్రతి ఏటా సంక్రాంతికి ముందు అధికారులు, పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహిస్తూనే ఉంటారు. కానీ పోలీసులు చేస్తున్న హెచ్చరిక లను బేఖాతరు చేస్తూ కోడిపందేల నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. పందెం బరులను సిద్ధం చేసుకుంటున్నారు. కూటమిలోని జనసేన పార్టీ నేతల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పందెం బరులు సిద్ధం చేస్తున్నారు. అమాత్యుల నుంచి ఆ పార్టీ కీలక నేతల ప్రత్యక్ష సహకారంతో పందేల నిర్వహణకు సన్నాహాలు వేగవంతమయ్యాయి. సాక్షాత్తూ హైకోర్టు ఆదేశాల మేరకు పందేలు జరగకుండా ప్రచార పర్వం ఒకవైపు కొనసాగుతుండగానే మరోవైపు వాటిని లక్ష్యపెట్టకుండా నిర్వాహకులు ఎవరి ఏర్పాట్లలో వారు బిజీబిజీగా ఉన్నారు. పోలీసుల ఆంక్షలు, నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ ఎట్టి పరిస్థితుల్లోను పందేలు ఆడి తీరాల్సిందేనంటూ కూటమినేతలు స్థానిక ఎమ్మెల్యేపై ఒత్తిడిపెంచారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు నిర్వహించిన బరులకు భిన్నంగా ఈసారి జనసేన పార్టీ నేతల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో పక్కాగా ఏర్పాట్లు చేసుకుని వీటిని నిర్వహించడానికి నేతలు పైర వీలు చేస్తున్నారు. దీనిలో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని రూరల్ మండల పరిధిలో సర్పవరం, తిమ్మాపురం, వలసపాకుల, వాకలపూడి, నేమం, తూరంగి, కొవ్వాడ తదితర గ్రామాలతో సహా కరప మండల పరిధిలోని కరప, గురజనాపల్లి, గొర్రిపూడి, విజయ రాయుడుపాలెం, వేళంగి, వేములవాడ తదితర గ్రామాల్లో పందేలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నారు. సర్పవరం, తిమ్మాపురం, కరప గురజనాపల్లి, గొర్రిపూడిలలో భారీగా పందేలు నిర్వహించాలనే యోచనలో నేతలున్నట్టు సమాచారం. ముఖ్యంగా పందేలతోపాటు పేకాటలు, గుండాట్లు, అశ్లీల నృత్యాలు కూడా నియోజకవర్గపరిధిలో ఈసారి నిర్వహించడానికి ఏర్పాటుచేస్తున్నట్టు సమాచారం. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు అడ్డుకోవాలని గతంలో న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు సైతం జారీ చేసింది కానీ క్షేత్రస్థాయిలో ప్రతి ఏటా

మిగతా 2లో..





### ఎంవీఏ కూటమికి
# చీటలు!
## ఉద్ధవ్ థాక్రే పార్టీ సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా ఇండియా కూటమిలోని పార్టీలో ఎవరిదారి వారు చూసుకుంటుండగా తాజాగా, మహారాష్ట్రలోనూ అదే పరిస్థితి నెలకొంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) కూటమిలోని కాంగ్రెస్, శరద్ పవార్ ఎన్సీపీ, ఉద్ధవ్ థాక్రే శివసేన పార్టీలు కలిసి పోటీ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో ఎంవీఏకు ఘోర పరాజయం ఎదురైంది. ఈ నేపథ్యంలో ఎంవీఏలో లుకలుకలు మొదలయ్యాయి. ఒక పార్టీపై మరో పార్టీ ఆరోపణలు, విమర్శలు చేసుకోవడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో మహారాష్ట్రలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎంవీఏ కూటమిలోని ఉద్ధవ్ థాక్రే శివసేన పార్టీ ఒంటరిగా పోటీ

మిగతా 2లో..

### బంగాళాఖాతంలో
# బలపడ్డ ఆవర్తనం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మరింత బలపడింది. దీని ప్రభావం మూడు రాష్ట్రాలపై పడే అవకాశం ఉంది. కేరళ, కర్ణాటక, తమిళనాడు సహా కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ కేంద్రం అంచనావేసింది. ఆగ్నేయ దిశగా బంగాళాఖాతం ఉపరితలంపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఏర్పడిన విషయం తెలిసిందే. సుమారు 2.5 కిలోమీటర్ల ఎత్తున వ్యాపించివుంది. ఇది మరింత బలపడింది. సముద్రం మీదుగా వీస్తోన్న బలమైన ఈస్టర్లీ విండ్స్ దీనికి తోడయ్యాయి. ఫలితంగా ఆవర్తనం మరింత విస్తరిస్తుందని ఐఎండీ

మిగతా 2లో..

### జగన్ బాధ్యుడైతే..
# చంద్రబాబూ కావాలి !
## .అంబటి సూటి ప్రశ్న..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో తిరుపతి వైకుంఠం టోకెన్ల తొక్కిస లాట అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి కారణమవుతోంది. ఇప్పటికే ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పడం, అలాగే టీటీడీ బోర్డు కూడా క్షమాపణ చెప్పాలని ఆదేశించడం, ముందు లేదన్నా ఆ తర్వాత ఛైర్మన్ బీఆర్ నాయుడు క్షమాపణలు కోరడం చూస్తున్నాం. అలాగే బాధితుల పరామర్శకు జగన్ మందీ మార్బలంతో రావడంపై కూటమి పార్టీలు విమర్శలు గుప్పిస్తూనే ఉన్నాయి. ఇదే క్రమంలో వైసీపీ నేత అంబటి రాంబాబు కూటమి సర్కార్ కు మరో కీలకమైన ప్రశ్న వేశారు. గతంలో తిరుమల లడ్డూ వివాదం నేపథ్యంలో తమపై విమర్శలు చేసిన కూటమిని టార్గెట్ చేసేలా అంబటి ఓ ట్వీట్

మిగతా 2లో..

# ఏపీకి కేంద్రం భారీ నిధులు !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వానికి కేంద్రం నుంచి గుడ్ న్యూస్ అందింది. ఏపీ ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో కేంద్ర నిర్ణయం ఉపశమనంగా మారనుంది. కేంద్రంలో...రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన నాటి నుంచి ఏపీ విషయంలో గతం కంటే సానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటు న్నారు. ఏపీకి పూర్తిగా అండగా నిలుస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అమరావతి, పోలవరం కు నిధులు ప్రకటించారు. ఇప్పుడు కేంద్రం మరోసారి ఏపీకి నిధులు విడుదల చేసింది.


**ఏపీకి 7 వేల కోట్ల నిధులు :** ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ఏపీకి కేంద్రం రిలీఫ్ ఇచ్చింది. మరో రెండు నెలల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్స రం ముగియనుంది. ఈ లోగా ప్రభుత్వం పైన సాధారణ ఖర్చులతో పాటుగా పథకాల నిర్వహణ భారంగా మారింది. తాజాగా జరిగిన కేబినెట్ భేటీలో అమ్మఒడి, అన్నదాత సుఖీభవ పథకాల అమలు పైన నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో విద్యార్థుల ఫీ రీయంబర్స్ మెంట్ నిధుల విడుదల కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఇటు ప్రతీ వారం ఆర్బీఐ

మిగతా 2లో..

## కొవ్వూరు టిడిపి కంచుకోటలో
# ఏం జరుగుతోంది ?




### అమరావతిలో కీలక నిర్మాణానికి
# కేంద్రం బ్రేక్ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అమరావతి కేంద్రంగా వేగంగా నిర్ణయాలు జరుగుతున్నాయి. ఇప్పటికే నిర్మాణాలకు సంబంధించి సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించింది. త్వరలో పనులు మొదలు పెట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నారు. ఇదే సమయంలో అమరావతి ఓఆర్ఆర్ ప్రాజెక్టులో కీలక నిర్ణయం జరిగింది. ఏపీ ప్రభు త్వం ప్రతిపాదించిన 189.4 కిమీ ఆరు వరుసల యాక్సెస్ కంట్రోల్ ఓఆర్ఆర్ కు కేంద్ర రవాణా శాఖ ఎలైన్ మెంట్ కమిటీ ప్రాధమికంగా ఆమోద ముద్ర

మిగతా 2లో..

### జగన్ కు కూటమి సర్కార్
# మరో బిగ్ షాక్
## ఆ పేరు కనిపించకుండా..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ ఆనవాళ్లు కనిపించకుండా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గత ప్రభుత్వం పలు పథకాలకు పెట్టిన పేర్లను ఇప్పటికే

మిగతా 2లో..

### యనమల రాజకీయ జీవితం
# ముగియబోతుందా..?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** యనమల రామకృష్ణుడు. ఆయన టీడీపీ అధినేత చంద్రబాబుకు ఎంత సన్నిహితులో అందరికీ తెలిసిన విషయమే. ఆయన రాజకీయ మేధావిగా గుర్తింపు పొందారు. ఆయన ఆర్థిక మంత్రిగా టీడీపీలో రికార్డు సృష్టించారు. స్పీకర్ గా ఆయనకు మంచి పేరుంది. ఆయన ఇచ్చిన రూలింగ్స్ కూడా ఇప్పటికీ సంప్రదాయాలుగా కొనసాగుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి పొలిట్ బ్యూరోలో ఉన్న యనమల రామకృష్ణుడు రాజకీయ జీవితం 42 ఏళ్ళు పై దాటింది. ఈ

మిగతా 2లో..


## ఎడిటర్ వాయిస్

# జిడిపి పతనం

కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి ఒకవైపు ఊదరగొడుతూ, దేశ ప్రజలను భ్రమల్లో ముంచే ప్రయత్నం చేస్తుండగా మరోవైపు దానికి భిన్నమైన వాస్తవ దృశ్యాలు ఒక్కొక్కటిగా ఆవిష్కృతమౌతున్నాయి. నిరుద్యోగం, అధిక ధరలు, ద్రవ్యోల్బణం, పాతాళానికి రూపాయి వంటి అంశాల తరువాత ఇప్పుడు స్థూల దేశీయోత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్టు-జిడిపి) చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25)లో జిడిపి 6.4 శాతానికి పరిమితం కానుందని అంచనా వేస్తూ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) తాజాగా విడుదల చేసిన గణాంకాలు చర్చనీయాంశంగా మారాయి. ఈ అంచనాలు నిజమైతే ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా విజృంభణ తరువాత గడిచిన నాలుగేళ్ల కాలంలో అతి తక్కువ పెరుగుదల అంచనా ఇదే రానున్న ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి సన్నద్ధమౌతున్న వేళ ఈ తాజా అంచనాలు విడుదల కావడం గమనార్హం.

నిజానికి గతంలోనే జిడిపి పతనానికి సంబంధించిన సంకేతాలు వెలువడ్డాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) 6.7 శాతం జిడిపి వృద్ధి మాత్రమే నమోదైంది. గత ఏడాది అదే సమయానికి జిడిపి 8.2 శాతంగా ఉండటం గమనార్హం. గత సంవత్సరం అన్ని త్రైమాసికాల్లోనూ సగటున 8 శాతం జిడిపి వృద్ధి నమోదు కావడంతో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి సాధించవచ్చని ఆర్‌బిఐ తొలుత అంచనా వేసింది. ఆ తరువాత దానిని సవరించి 7.1 శాతం వృద్ధి ఖాయమని పేర్కొంది. అయితే, తొలి త్రైమాసికంలో ఆ అంచనాను అందుకోలేదు. ఇక రెండవ త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్)లో వృద్ధి రేటు ఏకంగా 5.4 శాతానికి పడిపోయింది. ఇది రెండేళ్లలో కనిష్టం! మూడవ త్రైమాసికంలో రెండవ త్రైమాసికంతో పోలిస్తే కొంత పుంజుకున్నట్టు కనిపించినప్పటికీ తొలుత వేసిన అంచనాలతో పోలిస్తే దిగదుడుపే! మరోవైపు స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్-జివిఎ) గణాంకాలు కూడా తగ్గుదలనే చూపుతున్నాయి. జివిఎ 8.3 శాతం నుండి 6.8 శాతానికి పడిపోయింది. తొమ్మిది నెలల పాటు వరుసగా ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకున్న ఈ దిగజారుడును నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. మొదటి త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ మందగమనానికి ఎన్నికల కోడ్ కారణమని ప్రధానమంత్రితో పాటు ఆయన వందిమాగధులు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారు. ఇప్పుడు వృద్ధి రేటు నేల చూపులు చూస్తోందని స్పష్టమౌతోంది. ఫిబ్రవరి ఒకటవ తేదీన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలను పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ ఆర్థిక పతనానికి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఏమని సంజాయిషి ఇస్తుందో వేచి చూడాల్సిందే!

అదాని, అంబాని వంటి కొద్దిమంది కార్పొరేట్లకు మేలు చేసే నయా ఉదారవాద ఆర్థిక విధానాలే ఈ పరిస్థితికి కారణం. ఈ కారణంగానే ప్రజల మధ్య అంతరాలు పెరుగుతున్నాయన్న సత్యాన్ని గుర్తించడానికి మోడీ ప్రభుత్వం నిరాకరిస్తోంది. దేశంలో పెరుగుతున్న పేదరికాన్ని, అకలి కేకలను, నిరుద్యోగం, ఉపాధి రహిత పరిస్థితులను అనేక జాతీయ, అంతర్జాతీయ నివేదికలు ఎత్తి చూపినా కేంద్ర సర్కారులో చలనం ఉండటం లేదు. ప్రభుత్వ ఖర్చును, ముఖ్యంగా పేదల కోసం చేసే ఖర్చును భారీగా పెంచాలని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎందరో నిపుణులు, ఆర్థిక వేత్తలు చేసిన సూచనలను ఉద్దేశపూర్వకంగానే పెడచెవిన పెడుతున్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధుల దిగ్గోతే దీనికి నిదర్శనం. కనీస మద్దతు ధర చట్టం కోసం ఏళ్ల తరబడి రైతాంగం చేస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. రూపాయి విలువ పతనం కారణంగా ఎరువుల



ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాల్లో పెరుగుతున్న అంతరాలే మోడీ ప్రభుత్వ విధానాల వైఫల్యానికి నిదర్శనం!

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## బూడిద కుప్ప లాస్ ఏంజిలిస్

ఉన్నాయి. అయిదో రోజూ మంటల్లో తగుబడుతూనే వస్తోంది లాస్ ఏంజిలిస్. హాలీవుడ్ అగ్నికి అహూతి అయింది. పలువురు స్టార్ హీరోలు, దర్శకులు, టెక్నీషియన్ల నివాసాలు కాలి బూడిద అయ్యాయి. గతంలో ఎప్పుడూ లేనివిధంగా భారీగా ఆస్తినష్టం సంభవించిందిక్కడ. అనేక ప్రాంతాలు బుగ్గిపాలు అయ్యాయి. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. లాస్ ఏంజిలిస్ స్టేట్ గవర్నమెంట్ ఇప్పటికే ఎమర్జెన్సీని ప్రకటించింది. యుద్ధ ప్రాతిపదికన తరలింపు చర్యలు చేపట్టింది. 30,000 మందిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసింది. లాస్ ఏంజిలిస్ చుట్టూ దట్టమైన అడవులు ఉన్న విషయం తెలిసిందే. ఏంజిలిస్ నేషనల్ ఫారెస్ట్, మౌంటో ఆంటోనియో, శాంటా మోనికా మౌంటెయిన్స్ నేషనల్ పార్క్, పాయింట్ ముగు స్టేట్ పార్క్, మలీబు, పాలిసేడ్స్.. వంటివన్నీ అటవీ ప్రాంతాలే. వేల హెక్టార్లల్లో విస్తరించి ఉందీ అటవీ ప్రాంతం మొత్తం కూడా. పసిఫిక్ పాలిసేడ్స్‌లో తొలుత దావానలం చెలరేగింది. 23,000 మందికి పైగా నివాసం ఉండే ప్రాంతం ఇది. మంటలు చెలరేగిన తరువాత ఈ ప్రాంతం మొత్తాన్నీ ఖాళీ చేయించారు. పాలిసేడ్స్ అటవీ ప్రాంతానికి ఆనుకునే ఉన్న లాస్ ఏంజిలిస్‌లోని పలు జనావాసాలను అగ్నికీలలు చుట్టుముట్టాయి. లాస్ ఏంజిలిస్, ఆరెంజ్, వెంచురా, శాన్‌డియాగో, శాన్ బెర్నార్డినోల్లో భారీ అపార్ట్‌మెంట్లు సైతం మంటల బారిన పడ్డాయంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అనేక వాహనాలు మంటల్లో కాలి బూడిదయ్యాయి. వేలాదిమంది తమ నివాసాలను ఖాళీ చేశారు. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. హాలీవుడ్ స్టార్ హీరో మెల్ గిబ్సన్, ఆంటోనీ హాప్‌కిన్స్ నివాసాలు పూర్తిగా దగ్ధమైంది. బూడిదకుప్పలా మారాయి. ప్రమాద సమయంలో మెల్ గిబ్సన్ ఇంట్లో లేరు. తన కొత్త సినిమా షూటింగ్ కోసం టెక్సాస్ వెళ్లారు. బిల్లీ క్రిస్టల్, జెనికా, జెఫ్ బ్రిడ్జెస్, పారిస్ హిల్టన్, క్యారీ ఎల్విస్, మార్క్ హామిల్, మ్యాండీ మూర్, జేమ్స్ వుడ్, మిలో వెంటిమిగ్లియా, ఆడమ్ బ్రాడీ, జాన్ గుడ్‌మ్యాన్, అన్నా ఫేరిస్.. నటులు తమ ఇళ్లను ఖాళీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఈ కార్చిచ్చు ప్రభావం వల్ల వాతావరణం తీవ్రంగా ప్రభావితమైంది. ఉష్ణోగ్రత అమాంతంగా పెరిగింది. వేడి గాలులు ఉక్కిరిబిక్కిరికి గురి చేస్తోన్నాయి. వేడి గాలుల తీవ్రత 80 నుంచి 130 కిలోమీటర్ల వరకూ పెరుగుతుందని నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. మరో 24 గంటల పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## బీజేపీ రెండో జాబితా రిలీజ్

ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను ఖరారు చేసేందుకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తోపాటు పలువురు బీజేపీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఈరోజు బీజేపీ తన రెండో అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బీజేపీలో చేరిన కపిల్ మిశ్రాను కరవాల్ నగర్ నుంచి, హరీశ్ ఖురానాకు మోతీనగర్ అసెంబ్లీ స్థానం నుంచి టికెట్ ఇచ్చారు. ఈ జాబితాలో ఐదుగురు మహిళలకు చోటు దక్కింది. త్రినగర్ నుంచి తిలక్ రామ్ గుప్తాకు బీజేపీ టికెట్ ఇచ్చింది. సుల్తాన్‌పూర్ మజ్రా అభ్యర్థిగా కర్మ సింగ్‌ను ప్రకటించింది. లక్ష్మీనగర్ నుంచి అభయ్ వర్మకు మరోసారి అవకాశం కల్పించింది. ప్రస్తుతం లక్ష్మీనగర్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు అభయ్ వర్మ. కాగా, జనవరి 4న బీజేపీ 29 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను విడుదల చేసింది. తొలి జాబితాలో న్యూఢిల్లీ, కల్కాజీ వంటి పలు హైప్రొఫైల్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నామినేషన్ల దాఖలుకు జనవరి 17 చివరి తేదీ, ఆ తర్వాత జనవరి 18న నామినేషన్ల పరిశీలన, జనవరి 20 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఒకే దశలో ఫిబ్రవరి 5న జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు జరగనుంది. మరోవైపు, బీజేపీ, ఆప్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ తన ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాజీ ఎంపీ రమేశ్ బిధూరిని నిలబెట్టాలని నిర్ణయించుకున్నారని అన్నారు. అయితే, దీన్ని "నిరాధారమైన పుకారు" అని కొట్టిపారేయాలని సవాల్ విసిరారు. దీంతో రాజకీయ లబ్ధి కోసం కేజ్రీవాల్ అసత్య ప్రచారం చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. 'బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిని కేజ్రీవాల్ నిర్ణయించగలరా? అలాంటి వాదనలు చేయడానికి ఆయన ఎవరు?' అని అమిత్ షా ప్రశ్నించారు. 'జుగ్గీ బస్తీ ప్రధాన్ సమ్మేళన్'లో అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ మోసపూరిత వ్యాఖ్యలను పట్టించుకోరని అన్నారు. బీజేపీని గెలిపించేందుకు సిద్ధమయ్యారని చెప్పారు.

## యూపీలో కుప్పకూలిన రైల్వే స్టేషన్

కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారు. వీరిలో 23 మందిని సిబ్బంది కాపాడారు. అయితే మరో 25 మంది వరకూ శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న పైకప్పు స్లాబ్ మధ్యాహ్నం ఉన్నట్టుండి కుప్పకూలింది. పనులు జరుగుతున్న సమయంలో జరిగిన ఈ ఘటనలో కనీసం 20 మంది కార్మికులు చిక్కుకుపోయారని అధికారులు చెప్తున్నారు. ఇవాళ మధ్యాహ్నం 2:39 గంటలకు షట్టరింగ్ విఫలమవడంతో నిర్మాణంలో ఉన్న లింటల్ కూలిపోయింది. దీంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో కనీసం ఆరుగురు కార్మికులు గాయపడగా వారిని చికిత్స కోసం వారిని ఆస్పత్రికి తరలించారు. భవనం శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు స్థానిక యంత్రాంగం భారీ రెస్క్యూ ఆపరేషన్‌ను చేపట్టింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ , ప్రభుత్వ రైల్వే పోలీసులు ఘటనా స్థలిలో బాధితుల్ని రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం నిర్మాణంలో ఉన్న షట్టరింగ్ కూలిపోవడంతో ఈ సంఘటన జరిగిందని అదికారులు నిర్ధారించారు. సీనియర్ అధికారులతో కలిసి సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. చిక్కుకున్న కార్మికులను రక్షించడమే మా మొదటి ప్రాధాన్యత. రెస్క్యూ ప్రయత్నాల కోసం మేము మా వద్ద ఉన్న అన్ని వనరులను ఉపయోగిస్తున్నాము, "అన్నారాయన.

## ఎంవీఏ కూటమికి బీటలు!

చేసేందుకు సిద్ధమైంది. దీంతో ఎంవీఏ కూటమికి ఉద్ధవ్ థాక్రే గుడ్‌బై చెప్పినట్లేనని తెలుస్తోంది. ముంబై, నాగ్‌పూర్, థానేలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో శివసేన(యూబీటీ) ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుందని ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్ రౌత్ శనివారం వెల్లడించారు. దీంతో మహారాష్ట్రలో ఎంవీఏ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. కూటమి కారణంగా పార్టీ కార్యకర్తలకు అవకాశాలు ఉండటం లేదని, సంస్థాగతంగా కూడా పరిస్థితులు బాగోలేదన్నారు సంజయ్ రౌత్. ఈ క్రమంలోనే ఒంటరిగా పోటీ చేయాలని భావిస్తున్నట్లు సంజయ్ రౌత్ స్పష్టం చేశారు. ముంబై, థానే, నాగ్‌పూర్, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా పరిషత్‌లు, పంచాయతీ ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేయబోతున్నట్లు సంజయ్ రౌత్ తెలిపారు. ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని ఉద్ధవ్ థాక్రే సంకేతాలిచ్చారని సంజయ్ రౌత్ వెల్లడించారు. ఈ సందర్భంగా సంజయ్ రౌత్ ఎంవీఏ కూటమిలోని లోపాలను ఎత్తి చూపారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసమే ఇండియా కూటమి ఏర్పడిందని.. ఓటమి తర్వాత కనీసం సమీక్ష చేసుకునేందుకు ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో కూటమిలో నిరాశ, నిస్పృహలు ఏర్పడినట్లు చెప్పుకొచ్చారు. మరోవైపు, ఒంటరిగా పోటీ చేసే విషయంలో ఉద్ధవ్ థాక్రే నుంచి ప్రకటన వెలువడే వరకు వేచిచూస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మరోవైపు, ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ కూడా ఎంవీఏ కూటమికి షాకిచ్చే నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో జిల్లాల విభాగాలకే నిర్ణయాన్ని వదిలేసింది. కాగా, ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని మహాయుతి కూటమి మొత్తం 288 సీట్లలో 230 స్థానాలను కైవసం చేసుకుని ఘన విజయం నమోదు చేసింది. ఎంవీఏ మాత్రం 46 సీట్లతోనే సరిపెట్టుకుంది. కాంగ్రెస్ 20, శివసేన(యూబీటీ) 20, ఎన్సీపీ శరద్ పవార్ 10 స్థానాలు దక్కించుకున్నాయి.

## బంగాళాఖాతంలో బలపడ్డ ఆవర్తనం

చెబుతోంది. ఈ ఈస్టర్లీ విండ్స్ వేగం గంటకు 35 నుండి 45 కిలో మీటర్ల వరకు ఉండొచ్చు. గంటకు 55 కిలో మీటర్ల వరకకూ వెళ్లే అవకాశాలు ఉన్నాయి. దక్షిణ తమిళనాడు తీర ప్రాంతాలు, గల్ఫ్ ఆఫ్ మన్నార్, బంగాళాఖాతంలో నైరుతి- దక్షిణ ప్రాంతాల్లో బలమైన తూర్పు ఈదురు గాలులు వీస్తాయి. దీని ప్రభావంతో- కేరళ, కర్ణాటక, తమిళనాడుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని బెంగళూరులోని వాతావరణ కేంద్రం డైరెక్టర్ ఎన్ పువియరాసన్ తెలిపారు. ఈ నెల 13, 14 తేదీల్లో బెంగళూరులో ఓ మోస్తరు వర్షపాతం నమోదువుతుందని అన్నారు. దక్షిణ కర్ణాటక, తీర ప్రాంత జిల్లాల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు పడొచ్చని చెప్పారు. అదే సమయంలో ఉష్ణోగ్రత మరింత పడిపోతుందని పువియరాసన్ చెప్పారు. కనిష్ఠ ఉష్ణోగ్రత 10 నుంచి 11 డిగ్రీల వరకు నమోదవుతుందని చెప్పారు. చలి తీవ్రత, ఈదురుగాలుల ప్రభావం పెరుగుతుందని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. కేరళలో 10 జిల్లాలకు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. తిరువనంతపురం, కొల్లం, పథనంథిట్ట, అళప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, పాలక్కాడ్, మళప్పురం, వాయనాడ్ జిల్లాల్లో తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడొచ్చు. శుక్రవారం సాయంత్రం తిరువనంతపురం, కొల్లం, ఇడుక్కి, ఎర్నాకుళం, పథనంథిట్ట జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు పడ్డాయి. అటు తమిళనాడు వ్యాప్తంగా వచ్చే 72 గంటల పాటు అంటే- 12వ తేదీ వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పుదుచ్చేరి, కరైకల్‌లోనూ ఇదే తీవ్రత కనిపించే అవకాశాలు లేకపోలేదని అంచనా వేసింది. అదే సమయంలో చలి తీవ్రత భారీగా పెరుగుతుందని ఐఎండీ పేర్కొంది.

## జగన్ బాధ్యుడైతే.. చంద్రబాబూ కావాలి !

పెట్టారు. ఇందులో తిరుమల లడ్డూ వివాదాన్ని తాజా తొక్కిసలాట ఘటనతో పోలుస్తూ.. "కలవని "కల్తీ లడ్డుకి" బాధ్యుడు అప్పటి ముఖ్యమంత్రా? ఆరుగురు భక్తుల మృతికి ఇప్పటి ముఖ్యమంత్రి బాధ్యుడు కాదా?"అని అంబటి ప్రశ్నించారు. అప్పట్లో తిరుమల లడ్డూ కల్తీ కూటమి ప్రభుత్వంలో జరిగినా వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టు ఆధారంగా జరిగిందంటూ విపక్షాన్ని కూటమి సర్కార్ లో పార్టీలు టార్గెట్ చేశాయి. ఇప్పుడు తొక్కిసలాట ఘటనలో మాత్రం పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే కనిపించింది. దీంతో ఇప్పుడైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఘటనకు బాధ్యత తీసుకుంటారా అనే అర్థం వచ్చేలా అంబటి ఈ ట్వీట్ చేశారు. ఇప్పటివరకూ చంద్రబాబు కానీ, పవన్ కళ్యాణ్ కానీ, టీటీడీ బోర్డు కానీ ఈ ఘటనకు బాధ్యత తీసుకుంటామని ప్రకటించలేదు.

## అదుగో.. బరి

పోలీసులు విఫలం అయ్యేలా ఈ సంవత్సరం కూడా జరుగుతుందని కొంతమంది భావిస్తున్నారు. అయితే హైకోర్టు ఆదేశాలు జిల్లాస్థాయి అధికారులు పాటిస్తారా.. ధిక్కరిస్తారా లేక కోడిపందాల బరుల నిర్వాహకులు ఇచ్చే ముడుపులకు లొంగి మౌనం పాటిస్తారా అనేది ఈ సంక్రాంతికి జరిగే కోడిపందాలు పై ఆధారపడి ఉంది.

**'పుంజు'కున్న ధరలు.. రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకూ**

సంక్రాంతి బరిలో నిలిచే కోడి పుంజుల ధరలు ఔరా అనిపిస్తున్నాయి. పుంజు రకాన్ని బట్టి రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు ధర పలుకుతున్నాయి. బరిలో దిగితే నువ్వానేనా అన్నట్టు తలపడే రకాల్లో సేతువ జాతి ముందుంటుంది. దీని ధర రూ.70 వేల నుంచి రూ.లక్ష వరకు ఉంది. తర్వాత స్థానాల్లో పర్ల, పచ్చకాకి, డేగ, కాకి పుంజు, పెట్టమారు జాతులు ఉన్నాయి. పర్ల రూ. 50 వేలు, నెమలి రూ. 50 వేల నుంచి రూ.60 వేలు, కాకి డేగ పర్ల రూ.25 వేల నుంచి రూ.30 వేలు, ఎర్రకెక్కిరాయి రూ.40 వేలు, పచ్చకాకి డేగ రూ.30 వేల నుంచి రూ.40 వేలు ధరలు పలుకుతున్నాయి. వీటితో పాటు రసంగి, కెక్కరి, పూల, అబ్రస్, పందుడేగ, మైయిలా, సింగాలి, పెట్టమారు, పింగళ రకాలు రూ.25 వేల నుంచి రూ.30 వేల ధరలకు పందెంరాయుళ్లు కొనుగోలు చేస్తున్నారు. పుంజుల ప్రత్యేకతలు, సామర్థ్యం ఆధారంగా ధరలు ఉంటాయని పెంపకందారులు చెబుతున్నారు.

## ఏపీకి కేంద్రం భారీ నిధులు !

నుంచి ప్రభుత్వం రుణ సేకరణ చేస్తోంది. దీంతో.. ప్రస్తుతం కేంద్రం తీసుకున్న నిర్ణయం ఏపీకి రిలీఫ్ గా నిలుస్తోంది.

**పన్నుల వాటా విడుదల :** కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటాల పంపిణీ కింద ఏపీకి రూ.7,002.52 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణకు ఇదే పద్దు కింద కేంద్రంరూ.3,637 కోట్లను విడుదల చేసింది. జనవరి నెలకుగాను ఇవ్వాల్సిన పన్నుల వాటా పంపిణీ నిధులను కేంద్ర ఆర్థిక శాఖ గురువారం విడుదల చేసింది. దేశంలోని 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కలిపి మొత్తం రూ.1,73,030 కోట్లను విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా పన్నుల వాటా విడుదల చేశామని కేంద్రం తెలిపింది. రెండు రాష్ట్రాలకు ఇదే సమయంలో రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సహాయం చేయడానికి ముందస్తు వాయిదాలు విడుదల చేసినట్లు స్పష్టం చేసింది. కేంద్రం విడుదల చేసిన పన్నుల వాటా విడదలతో ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలకు ఆర్దికంగా ఉపశమనం లభించనుంది. తెలంగాణలో ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు కేంద్రం ఈ నిధుల విడుదల ద్వారా కొంత మేర ఆర్దికంగా ఇబ్బంది కర పరిస్థితుల నుంచి బయటపడే అవకాశం ఏర్పడుతోంది.

## మరో బిగ్ షాక్

తొలగించింది. వాటి స్థానంలో కొత్త పేర్లను ఎంపిక చేసి పెట్టింది. ఇదే క్రమంలో తాజాగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రం సాయంతో నడుస్తున్న ఓ పథకానికి గతంలో జగన్ పెట్టుకున్న పేరును మార్చేసింది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం నుంచి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద మంజూరైన ఇళ్లను పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో నిర్మించేందుకు వీలుగా జగనన్న కాలనీలుగా పేరు పెట్టింది. పలు చోట్ల ఇదే పేరుతో కాలనీల నిర్మాణాలు కూడా జరిగాయి. మరికొన్ని ప్రాంతాల్లోనూ ఈ కాలనీల నిర్మాణం కొనసాగుతోంది. ఇలాంటి తరుణంలో జగనన్న కాలనీల పేరును మారుస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో జగనన్న కాలనీల పేరును పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ గా మారుస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇకపై రాష్ట్రంలో జగనన్న కాలనీల పేరుతో నిర్మాణం అవుతున్న కాలనీల పేర్లన్నీ పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ గా మార్చబోతున్నారు. ఇప్పటికే గతంలో జగన్, వైఎస్సార్ పేరుతో అమలైన పలు పథకాలకు ఎన్టీఆర్ పేరుకు మారుస్తున్నకూటమి ప్రభుత్వం ఇప్పుడు ఇళ్ల నిర్మాణ పథకానికి కూడా పేరు మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది. తద్వారా ఈ కాలనీలకు కేంద్రం సాయం అందిస్తున్నా సొంత పేర్లతో చేపడుతున్నారన్న అప్రతిష్టకు కూడా ప్రభుత్వం చెక్ పెట్టేస్తోంది.

## ముగియబోతుందా..?

సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో అయన ఎపుడూ పదవిలో లేకుండా ఖాళీగా ఉన్నది బహు తక్కువ. ఆయన అనేక సార్లు అసెంబ్లీకి అలాగే రెండు సార్లు శాసనమండలికి ఎన్నిక అయ్యారు అటువంటి యనమల రాజకీయం మార్చి 30తో ముగియబోతోందా అన్న చర్చ అయితే ఉంది. ఆయన ఈ మార్చి 30తో శాసనమండలి నుంచి ఎమ్మెల్సీగా రిటైర్ కాబోతున్నారు. మళ్లీ ఆయనకు అక్కడ బెర్త్ ఉంటుందా అంటే అది కూడా చెప్పలేని పరిస్థితి ఉంది. ఇక 2026లో రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతున్నాయి. అందులో కూడా ఆయనకు ఒక చోటు ఉంటుందా అంటే అది కూడా డౌటే అంటున్నారు. మొత్తానికి చూస్తే టీడీపీని దశాబ్దాల పాటు శాసించి నాయకుడిగా ఉన్న యనమల రాజకీయ జీవితం ఇలా అనుహ్యంగా ముగియ పోతుందా అంటే పరిణామాలు అలాగే ఉన్నాయి. ఆయన ఇటీవల కాకినాడ పోర్ట్ గురించి మాట్లాడుతూ బీసీలకు అన్యాయం అని కొన్ని కీలక కులాలను ప్రస్తావించడంతో ఆయన బాబుకు రాసిన బహిరంగ లేఖ కూడా సంచలనం అయింది. దాంతో నాటి నుంది అధినాయకత్వంతో ఆయనకు గ్యాప్ అయితే వచ్చింది అని అంటున్నారు. దాంతో పాటుగా మరో ప్రచారం కూడా ఉంది. అదేంటి అంటే అధినేత చంద్రబాబు అపాయింట్మెంట్ ఆయనకు దొరకడం లేదని. యనమల పార్టీకి ఇరుకున పెట్టే విధంగా లేఖ రాశారు అన్నది కూడా ఉందిట. దాంతో పాటు హై కమాండ్ కి యనమలకు మధ్య గ్యాప్ వచ్చింది అన్నది గ్రహించిన గోదావరి జిల్లా నాయకులు కూడా ఆయనకు దూరంగా జరుగుతున్నారుట. ఈ మొత్తం పరిణామాలను చూస్తే కనుక యనమల రాజకీయ జీవితానికి పెద్ద ఫుల్ స్టాప్ పడబోతోంది అని అంటున్నారు. యనమలకు పార్టీ ఎంతో గౌరవం ఇచ్చిందని ఆయనతో పాటు ఆయన కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చామని అయినా ఆయన హై కమాండ్ కి ఇబ్బంది పెట్టేలా ఇటీవల లేఖ రాయడం వల్లనే ఈ పరిస్థితి వచ్చింది అని అంటున్నారు. ఈ మొత్తం విషయాలను గమనిస్తే కనుక యనమలకు ఇక రిటైర్మెంట్ ఖరారు అనే అంటున్నారు. అయితే యనమల ఇంతటి సుదీర్ఘ రాజకీయ జీవితంలో పార్లమెంట్ కి ఒకసారి అయినా వెళ్ళాలని అనుకున్నారు. అది కూడా రాజ్యసభ సభ్యునిగా చేయాలని అనుకున్నారు. అయితే అది ఇపుడు నెరవేర అవకాశాలు లేవని అంటున్నారు. ఇందులో నిజానిజాలు ఎంత వరకూ ఉన్నాయో చూడాలి.

## కేంద్రం బ్రేక్ !

వేసింది. కాగా, ఓఆర్ఆర్ కు దగ్గరగా ప్రతిపాదించిన తూర్పు బైపాస్ అవసరం లేదని పేర్కొంది.

**కేంద్ర కమిటీ ఆమోదం..**

అమరావతిలో కీలక అడుగులు పడుతున్నాయి. అమరావతిలో ఏపీ ప్రభుత్వం 189.4 కిలోమీటర్ల తో ఒకే ఎలైన్‌మెంట్‌ను ప్రతిపాదించింది. ఈ ఓఆర్ఆర్ ప్రాజెక్టు పైన జాతీయ రహదారులు – రవాణా శాఖ ఎలైన్ మెంట్ కమిటీలు పరిశీలన చేసారు. కొన్ని స్వల్ప మార్పులు సూచించింది. ఈ ప్రాజెక్టుకు సివిల్‌వర్క్స్, భూసేకరణ వ్యయం కలిపి 16 వేల 310 కోట్ల వ్యయమవుతుందని అంచనా. నిర్మాణంలో వినియోగించే సిమెంట్, స్టీల్, బిటుమిన్ తదితరాలకు రాష్ట్ర జీఎస్టీ మినహాయింపు ఇవ్వటంతో పాటుగా.. కంకర, గ్రావెల్ తదితరాలకు సీనరేజ్ ఫీజు మినహాయింపు ఇస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

**చంద్రబాబు హామీతో..**

దీంతో, ఈ మేర వ్యయం 11 వందల 56 కోట్ల మేర తగ్గుతుంది. దీంతో చివరకు 15 వేల 154 కోట్లు కేంద్రం వెచ్చించాల్సి ఉంటుందని అంచనాకు వచ్చారు. ఓఆర్ఆర్ నిర్మాణానికి 150 మీటర్ల వెడల్పుతో భూసేకరణ చేయాలని రాష్ట్రప్రభుత్వం ప్రతిపాదించింది. భవిష్యత్‌లో ఓఆర్ఆర్ వెంబడి రైల్వేలైన్ నిర్మాణం, ఇతరత్రా వాటికి భూమి అవసరమని పేర్కొంది. 6 వరుసల రోడ్డుకి 70 మీటర్ల వెడల్పుతో భూసేకరణ సరిపోతుందని, భవిష్యత్తులో 8 వరుసల విస్తరణకూ వీలుంటుందని కమిటీ తెలిపింది. ఇదే సమయంలో ఈ కమిటీ మరో కీలక సూచన చేసింది. నాలుగు వరుసల బైపాస్ అవసరం లేదని స్పష్టం చేసింది.

**బైపాస్ అవసరం లేదు**

ఏపీ ప్రభుత్వంవిజయవాడకు తూర్పువైపు ప్రతిపాదించిన 4 వరుసల బైపాస్ అక్కర్లేదని కమిటీ తేల్చింది. ఇప్పటికే ఓఆర్ఆర్ నిర్మాణ ప్రతిపాదన ఉండడంతో, దానికి సమాంతరంగా ఉండే తూర్పు బైపాస్ నిర్మించాల్సిన అవసరం లేదని పేర్కొంది. రెండింటికీ మధ్య ఎక్కువ దూరం లేని విషయాన్ని ప్రస్తావించింది. అయితే చెన్నై-కోల్‌కతా హైవేలో కాజా వద్ద పూర్తయ్యే విజయవాడ పశ్చిమ బైపాస్‌ను ఓఆర్ఆర్‌తో అనుసంధానం చేయాలని సూచన చేసింది. ఓఆర్ఆర్ పరిధిలో భూముల క్రయవిక్రయాలను స్తంభింపజేయాలని కమిటీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. లేకపోతే భూసేకరణ వ్యయం పెరిగిపోయే ఛాన్స్ ఉందని అభిప్రాయ పడింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ జనవరి/12/2025





www.viswamvoice.com


## కొవ్వూరు టిడిపి కంచుకోటలో

# ఏం జరుగుతోంది ?

### రెండు ముక్కలైన పార్టీ!.. అధినేతకు...యువనేతకు కొత్త తలనొప్పి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ 2గా చీలిపోయిందన్న విశ్లేషణలు గట్టిగా వినిపిస్తు న్నాయి. వైసీపీని దెబ్బతీయడా నికి చేస్తున్న ప్రయత్నాలు సొంతపార్టీలో కుంపట్లకు కారణమవుతున్నా యంటోంది కేడర్. తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా పేరు పడింది. పార్టీ పుట్టినప్పటి నుంచి 1999, 2019 మినహా ప్రతి ఎన్నికలోనూ టిడిపినే ఇక్కడ గెలిచింది. పార్టీ కష్టాల్లో ఉన్న 2004,2009లో సైతం కొవ్వూరులో తెలుగుదేశం అభ్యర్థులే గెలిచారు. అలాంటి చరిత్ర ఉన్న కొవ్వూరులో టీడీపీని చేజేతులా పార్టీ అధిష్టానమే నాశనం చేసుకుంటుందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. కారణం అక్కడ పార్టీలో పెరిగిపోయిన వర్గపోరు.. కుమ్ములాటలు.

**పార్టీలో చిచ్చుపెట్టిన రాజీవ్ కృష్ణ చేరిక** : కొవ్వూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎవరైనా అక్కడ శాసనం మాత్రం దొమ్మేరు దివాణందే. దొమ్మేరు జమీందార్లుగా పేరున్న పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు), ఆయన సోదరుడు అచ్చిబాబు చెప్పిన మాటే వేదంగా అక్కడ చెల్లుబాటు అయ్యేది. కృష్ణ బాబు ఐదుసార్లు కొవ్వూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కొవ్వూరు ఎస్సీలకు రిజర్వ్ అయ్యింది. అప్పటి నుంచి టీవీ రామారావు, కెఎస్ జవహర్, తానేటి వనిత (వైసీపీ), ముప్పిడి వెంకటేశ్వర రావు కొవ్వూరు నుంచి గెలిచారు. వీరి గెలుపు వెనుక ఉన్నది పెండ్యాల కుటుంబమే అన్నది బహిరంగ రహస్యం. దాదాపు 23 ఏళ్ళ ఎమ్మెల్యేగా పని చేసిన చరిత్ర ఉన్న కృష్ణ బాబు అనూహ్యంగా 2012లో వైసీపీలో చేరారు. దీంతో కంగారుపడిన టిడిపి శ్రేణులకు ఆయన సోదరుడు అచ్చిబాబు అండగా నిలబడ్డారు. ఆ తర్వాత ఎన్నికల్లో కెఎస్ జవహర్ టీడీపీ నుంచి గెలిచి మంత్రి అయ్యారు. 2019లో జగన్ హవాలో తానేటి వనిత కొవ్వూరులో గెలిచి హెూం మంత్రి అయ్యారు. ఆ గెలుపు వెనక ఉన్నది కృష్ణ బాబు అల్లుడు రాజీవ్ కృష్ణ అని ఆయన వర్గం ప్రచారం చేసుకుంది.

ఆ టైంలో వైసిపిలో రాజీవ్ కృష్ణ ఒక వెలుగు వెలిగారు. అయితే 2024లో సీన్ మారింది. కూటమి ప్రభంజనంలో టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ఇక్కడ నుంచి గెలిచారు. ఆ గెలుపునకు అచ్చిబాబు మద్దతు తోడ్పడింది.

**కొవ్వూరులో మొదలైన గొడవలు** : ఈ తరుణంలో కృష్ణబాబు మృతి చెందడం, ఆయన అల్లుడు రాజీవ్ కృష్ణ టిడిపి గూటికి చేరడం జరిగిపోయాయి. అయితే ఈ చేరిక తనకు తెలియకుండానే జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తనను కలిసిన కార్యకర్తలతో చెప్పినట్టు తెలుస్తోంది. అటు అచ్చిబాబు కూడా అధిష్టానం వైఖరితో అలకబూనారు. 2019-24 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇబ్బందులు పడు తున్నప్పుడు వారికి అండగా నిలబడింది స్థానిక తెలుగుదేశం నాయకులు. అయితే తమకు తెలియ కుండా రాజీవ్ కృష్ణను అధి ష్టానం ఎ ా రీ ట ల ో చేర్చుకోవడంపై వారు మనస్థాపం చెందినట్టు చెబుతున్నారు. ఎవరైతే తమని ఇబ్బందులు పెట్టారో వాళ్లకి పార్టీలో పెద్దపీట వేయడం ఏంటనేది వారి వాదన. మరోవైపు అన్ని సర్దుకుంటాయని పార్టీ హై కమాండ్ భావిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా కనిపించడం లేదు. మొదటి నుంచి మాజీ మంత్రి జవహర్‌ను కొవ్వూరు టీడీపీలోని ఒక వర్గం వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు రాజీవ్ కృష్ణ, జవహర్ ఏకం అయ్యారు అనేది వారి వెర్షన్. రాజీవ్ కృష్ణ, జవహర్ ఆశీస్సులతో సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ఫ్లెక్సీలు వెలియడాన్ని సాక్ష్యంగా చెబుతున్నారు. నిజానికి 2024లో కొవ్వూరు సీటు తనకే అని జవహర్ భావించారు. 2019 ఓటమి తర్వాత టిడిపిలో బలంగా వాయిస్ వినిపించిన వాళ్లలో ఆయన ఒకరు. కానీ గోపాలపురం నుంచి వచ్చిన ముప్పిడి వెంకటేశ్వరరావుకు అధిష్టానం ఎమ్మెల్యే సీటు ఇవ్వడంతో జవహర్ సైలెంట్ అయ్యారు. అంతా చల్లబడింది అనుకున్న సమయంలో కొవ్వూరులో కొత్త గ్రూపులు బయలుదేరడం నియోజక వర్గంలో కుమ్ములాట్లకు కారణమైంది. వైసీపీని ఇబ్బందులు పెట్టాలనుకునే ప్రయత్నంలో ఆ పార్టీ నాయకులను ఆకర్షించి సొంత పార్టీలో కుమ్ములాట్లకు కారణం అవుతోంది అధిష్టానం అనేది కొవ్వూరు పరిస్థితులను గమనిస్తున్న వారి విశ్లేషణ. టిడిపి హై కమాండ్ మేల్కొని కొవ్వూరు గ్రూపు తగాదాలకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టకపోతే పార్టీ కంచుకోటగా ఉన్న కొవ్వూరు చేజారిపోయే ప్రమాదం లేకపోలేదు.

## స్వర్ణాంధ్ర డైరీ ఆవిష్కరణ

**స్వర్ణాంధ్ర సేవలు ఆదర్శనీయం**

**సేవ కోసం స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన రాంబాబు అభినందనీయులు**

**27వ వార్షిక డైరీ ఆవిష్కరణలో**

**ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి ప్రశంసలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

వృద్ధులు నిరాశ్రయుల కోసం 27 సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న స్వర్ణాంధ్ర సేవా సంస్థ 2025 డైరీని జీవితమే సంస్థ సీనియర్ డివిజనల్ మేనేజర్ కే సంధ్యారాణి ఆవిష్కరించారు. శనివారం మధ్యాహ్నం ఎల్ఐసి మారంపూడి డివిజనల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు గుబ్బల రాంబాబు మరియు స్వర్ణాంధ్ర బృందంతో కలిపి డైరీని ఆవిష్కరించారు..ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ నిధులు లేకుండా 27 సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా సంస్థలు నడపడం చాలా గొప్ప విషయం అన్నారు.పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్న స్వర్ణాంధ్ర 27వ వార్షికోత్సవ డైరీని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నగరంలో నిరాశ్రయులు,వృద్ధులు, ఒంటరి జీవులు కోసం ఉచిత అన్నదాన సేవలతో పాటు ఉచితంగా వసతి కల్పిస్తూ సమాజాభివృద్ధికి రాంబాబు కృషి చేస్తున్నారన్నారు. మహిళల సాధికారత కొరకు ఉచితంగా వృత్తి నైపుణ్యం గల కుట్టు శిక్షణ మగ్గం బ్యూటిషన్ కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ అందిస్తూ మహిళా అభివృద్ధికి విశేష కృషి చేస్తుండడం ప్రశంసనీయమన్నారు.రాంబాబు జీవిత బీమా సంస్థ ఉద్యోగిగా, ఉద్యోగుల సంఘం నాయకులుగా, సేవలందించి స్వచ్ఛంద పదవి విరమణ తో పూర్తి సమయం సమాజ సేవ కోసం అంకితమవడం గర్వకారణం అన్నారు.స్వర్ణాంధ్ర మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగాలని సంధ్యారాణి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సంధ్యారాణిని స్వర్ణాంధ్ర పక్షాన దుస్సాలులతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఉపాధ్యక్షులు బత్తుల భరణితాతేశ్వర్, సహాయ కార్యదర్శి ఇలిపీ శ్రీనివాస్, పులగుర్త సాయిబాబా,స్వర్ణాంధ్ర సిబ్బంది హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో సంక్రాంతి

# సంబరాలు





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల మరియు పిజి డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మహిళా అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, సి.సి.సి.ఛానల్ అధినేత పంతం కొండలరావు,రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి,ప్రిన్సిపాల్స్ ఎస్.కె.ఎన్.రెహమాన్, చంద్రశేఖర్ ,రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఆనంద్ లు వేదిక మీద ఉండగా,ఆదిత్య విద్యార్థినులు ఎంతో హుషారుతో సందడి చేశారు.అందమైన రంగవల్లులను తీర్చి చక్కని నృత్యాలు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎస్.కె.ఎన్. రెహమాన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు 96% ఉత్తీర్ణతసాధించగా, కొందరు విద్యార్థులు ఒక్కొక్కరు 31,26, ఉద్యోగాలను పొందారని, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లోనే కాక సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఇటీవల జరిగిన న్యాక్ టీం వారి మెప్పులు కూడా పొందారని ,84 % ఉద్యోగాలు సాధించారని చెప్పారు. దేశానికి ఒక్కొక్కరిని సెలెక్ట్ చేసుకునే కంపెనీలలో 34 లక్షల జీతం పొందుతూ తమ విద్యార్థిని ఉద్యోగం చేస్తుందని రెహమాన్ తెలియజేశారు. టి.సి.ఎస్ లో అత్యధికమైన ఉద్యోగాలు సాధించిన ఏకైక సంస్థ ఆదిత్య అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కు తమ విద్యార్థులు ఏ సేవా కార్యక్రమంలోనైనా పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని సభాముఖంగా తెలియజేశారు. డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి మాట్లాడుతూ ఆదిత్య కళాశాల స్థాపించిన దగ్గర నుండి తమ విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో అత్యధికంగా జీతాలు తెచ్చుకుని ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ అనతి కాలంలోనే, తక్ష్య స్కూలు సాధించిన విజయం చూసి తాను ఆశ్చర్యపోయానని, ఆదిత్య విద్యార్థులు ఎక్కడైనా అన్నిటిలో ముందుంటారని, ఈ హుషారు ఈ జోరు చూడడానికే తాను వచ్చారని ప్రతిసారి ఇక్కడి నుండి కొంత ఎనర్జీని తను తీసుకుంటానని తండ్రితో సమానులైన, గంగిరెడ్డిని స్ఫూర్తిగా తీసుకుంటామని తెలియజేశారు.తెలంగాణ నుండి ఎందరో పండుగకు విచ్చేసేవాళ్లు తను బాగు చేసిన రోడ్ల గురించి సిటీని అందంగా తీర్చిదిద్దిన వైనం గురించి ఫోన్ చేసి చెప్తున్నారు అని,, ఆరు నెలల్లోనే ఇంత అభివృద్ధి జరిగితే, ఇంకా ఎంతో తాను ఈ నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి చేయగలనని, ఇప్పటికే విశాఖపట్నం అనకాపల్లి దగ్గర ఉద్యోగాలు ఇవ్వడానికి పరిశ్రమ నెలకొల్పుతున్నామని, అందరికీ ఉపాధి సౌకర్యాలు కలగ చేస్తామని రాజమండ్రి సాంస్కృతిక రాజధానిగా పునర్వైభవం తీసుకొస్తామని సమయం లేకపోయేది అనేది సరికాదని మనం సమయాన్ని ప్రణాళికా సమాజంగా రూపొందించుకోవాలని చెప్పారు. ఎన్నో దుష్టశక్తుల తనని అడ్డగించినప్పటికిని ఒత్తిడిలు తెచ్చినప్పటికిని తాను ప్రజాక్షేమం కోసం ఎంత దూరమైనా వెళ్తానని ఇప్పుడు మహిళలు సురక్షితంగా ఉన్నారని చైన్ బ్యాచ్ లు, మాదకద్రవ్య సేవ చేసే మనుషులను చాలావరకు అదుపులో పెట్టామని, ఇదివరకు మహిళలకు లేని భద్రత ఇప్పుడు కల్పించామని వారి ఘంటపదంగా చెప్పారు.సి.సి.సి. అధినేత పంతం కొండలరావు మాట్లాడుతూ ఏ విషయంలో నైనా సరే ఉద్యోగాలైన విద్యలో అయినా సేవా కార్యక్రమంలో అయినా జీవ కారుణ్య లో అయినా ఆదిత్య విద్యార్థులు ముందుంటారని దానికి డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి అధినేత నల్లమిల్లి శేషారెడ్డి కారణమని తెలియజేశారు. ఆదిత్య ఉద్యోగాలు అవకాశాలు లాభాలు గురించి వేదిక మీద ఉన్న వాళ్ళందరూ చెప్పారని ఒక ముఖ్య విషయం ఉన్నదని 70% వీళ్ళ విజయాలు అయితే అందులో 30% డాక్టర్ జి.వి. ఎస్ నాగేశ్వరరావు చేపట్టే ఎన్. ఎస్ .ఎస్ .కార్యక్రమాలని, దానికి సోదరి డా.బి హెచ్.వి.రమాదేవి కూడా తోడుగా ఉండడం సంతోషకరమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంఎల్యే అది రెడ్డి వాసు గురించి మాట్లాడుతూ, వీరరాఘవమ్మని మేయరుగా గెలిపించామని తరువాత ఎమ్మెల్సీగా వారి తండ్రి అప్పారావుని ఆ తరువాత కోడలు భవానీ ని, ఇప్పుడు ఆదిరెడ్డి వాసుని గెలిపించామనీ తెలియజేశారు. వాసు మాటల వాడు కాదని చేతల వాడని ఆరు నెలల్లోనే ఎంతో అభివృద్ధిని చేశాడని, ఇంకా ప్రజల నమ్మకం వమ్ము కాకుండా ఎన్నో సేవలు చేయగలడని తెలియజేశారు. మహిళా అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ మాట్లాడుతూ వేదిక మీద ఉన్న అతిథులకు ఉన్న అతిథులకు, దిగువన ఉన్న అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సీతాకోక చిలుకలు లాంటి,చిన్నారులకు తమ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిత్య అంటేనే ఉత్సాహం అని అన్ని కార్యక్రమాల్లో ముందు ఉంటారని ఆమె సందర్భంగా మెచ్చుకున్నారు. మీరు ఉత్సాహం చూస్తుంటే తనకు ఎంతో ఆనందంగా ఉందని, మీరు చదువులోనే కాకుండా ఉద్యోగాల్లోనే కాకుండా సమాజసేవలో కూడా ముందు ఉండడం, అన్నిచోట్ల అనేక బహుమతులు పొందడం తనకు.ముచ్చటగా వుందనీ ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులే వ్యాఖ్యాతలుగా, వందన సమర్పరకులుగా ఉండడం విశేషం.

## తాలిబన్ తరహా పాలన సాగిస్తున్న తండ్రీ కొడుకులు

- పేపర్ మిల్లు కార్మిక నేతను బెదిరించి, మాట మారుస్తారా
- ఎవరెవర్ని బెదిరించారో .. ఆ ఆడియోలన్నీ సేకరిస్తాం
- ఈ ఆగడాలను అంత తేలిగ్గా వదిలి పెట్టె ప్రసక్తి లేదు
- ఎమ్మెల్యే తండ్రి ప్రతి వ్యాపారిని బెదిరించి చిట్ వేయిస్తున్నారు
- రాజకీయ బిక్ష పెట్టిన గురువు గోరంట్లనే దెబ్బకొట్టారు కదా !
- ఎంపీగా ఉంటూ ఆస్తులు అమ్ముకున్నా..
- అఫిడవిట్లు బహిరంగ పరుస్తా
- టీటీడీ బోర్డును తక్షణం రద్దు చేయాలి
- ఎవరి హయాంలో అభివృద్ధి ఎంతో చర్చకు సిద్ధమా
- మాజీ ఎంపీ భరత్ రామ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

ఎమ్మెల్యే,ఆయన తండ్రి రాజమండ్రిలో తాలిబన్ తరహా పాలన చేస్తున్నారని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. పేపర్ మిల్లు కార్మిక సంఘాల నాయకుడిని దారుణంగా బెదిరించడం ఇందుకు నిదర్శనమన్నారు. ఫోన్ లో బెదిరించి ఇప్పుడు అది ఫేక్ అంటూ మాట మారుస్తున్నారని ఆయన విమర్శించారు. రాజమండ్రిలో రౌడీయిజాన్ని ఒక కల్చర్ గా తెచ్చారని ఆయన విమర్శించారు.స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ కార్మిక నాయకుడిని బెదిరించిన వయ్యవహారంలో రాజమండ్రి ఎమ్మెల్యే తండ్రి అప్పారావు పాలిగ్రాఫ్ టెస్ట్ కి సిద్ధమా అని ప్రశ్నించారు. అసలు ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా, ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అనే అనుమానం కలుగుతోందన్నారు. కార్మిక నాయకుడు ప్రవీణ్ చౌదరి తాత ఎమ్మెల్యేగా చేసారని, అలంటి వ్యక్తిని మీ ఇల్లెక్కడో తెలుసు అని బెదిరిస్తారా అని భరత్ నిలదీశారు. ప్రవీణ్ చౌదరి ధైర్యవంతుడు కాబట్టి ఆడియో బయట పెట్టాడని,ఇంకా బయట పెట్టలేని వాళ్ళు చాలామంది ఉన్నారని భరత్ అన్నారు. బెదిరింపు ఆడియోలన్నీ సేకరిస్తామని, అంత సామాన్యంగా వదిలే ప్రసక్తి లేదని ఆయన స్పష్టంచేసారు. సేకరించిన ఆడియోలు, వీడియోలు ప్రజల ముందు పెడతామని, ప్రజలే నిర్ణయిస్తారని ఆయన అన్నారు. పేపర్ మిల్లు కార్మికుల వేతనాలు 10000 రూపాయలు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ఆదిరెడ్డి వర్గం గతంలో హామీ ఇచ్చిందని, ఇప్పుడా హామీ పట్టించుకోవటం లేదని ఆయన విమర్శించారు. 'నేను చేసిన తప్పేంటి? నేను ఏంచేసానో ప్రజల ముందు పెట్టాను. రాజమండ్రిలో వేలాదిమంది వ్యాపారులున్నారు. ఏ ఒక్క వ్యాపారినైనా ఇబ్బంది నేను పెట్టిన సందర్భం ఒక్కటైనా ఉందా అని భరత్ ప్రశ్నించారు. పైగా వ్యాపారులకు ఎక్కడ కావాలంటే అక్కడ రోడ్లు వేసానన్నారు.మరి ఎమ్మెల్యే వాసు తండ్రి కారులో చిట్ఫండ్ అప్లికేషన్లు పెట్టుకు తిరుగుతున్నారు. ప్రతి వ్యాపారిని బెదిరించి చిట్ వేయిస్తున్నారు అని ఆయన ఆరోపించారు. హెరిటేజ్ షేర్లు ఒక్కసారిగా పెరిగిపోయిన చందంగా మీ వ్యాపారాలు కూడా పెరిగిపోయాయా అని ఆయన ఎద్దేవా చేసారు.ఆదిరెడ్డి కుటుంబం అని చెప్పుకుంటున్నా రు కదా ఎమ్మెల్సీగా, మేయర్ గా ,ఇద్దరు ఎమ్మెల్యుగా మొత్తం నాలుగు పర్యాయాలు చేశారు. కదా, ఇప్పుడు నెగ్గిన విషయాన్ని పక్కన పెడితే గతంలో మూడు పర్యాయాలలో చేసిన మీరు ఎంత అభివృద్ధి చేసారు నా హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందనే దానిపై చర్చకు సిద్ధమా అని భరత్ సవాల్ చేసారు. నా హయాంలో ఎన్నో రోడ్లు వేయించి, సుందరీకరణ చేయించానని, అయితే ఇందులో డబ్బులు తినేశానని ఎవరెవరిచేతో మాట్లాడిస్తున్నా రని, అయితే నేను ఎంపీ కాకముందు ఎన్ని ఆస్తులున్నాయి, ఎంపీ అయ్యాక ఎన్ని ఆస్తులు అమ్ముకున్నామో మొత్తం అఫిడవిట్లు బహిరంగంగా చూపిస్తా అని ఆయన ప్రకటించారు.ఎంపీగా ఉన్నప్పుడు ఒక్క ఆస్థి అయినా కొన్నానా అని ఆయన ప్రశ్నించారు. పైగా ఆస్తులు అమ్ముకున్నానన్నారు. ఏవి అప్పారావు రోడ్డులో మార్కెట్ విలువ వంద కోట్లు ఉండే ఆస్తిని గతంలో తాము అమ్ముకున్నామని ఆయన ఉదహరించారు. నా పేరున కానీ, నా కుటుంబ సభ్యుల పేరున గానీ ఎలాంటి ఆస్తులు కొనలేదని,ఒక్కొక్క ఆస్థి అమ్ముకున్నామని ఆయన అన్నారు.ఈరోజు కాకపోతే రేపు వ్యాపారం చేసుకుంటామని, కానీ రాజకీయాన్ని వ్యాపారంగా మార్చేసింది మీరేనని భరత్ అన్నారు. మీకు రాజకీయ భిక్ష పెట్టిన గోరంట్ల బుచ్చయ్య చౌదరిని తూలనాడిన తీరు దారుణం అన్నారు. 2009లో గోరంట్లకు వెన్నుపోటు పొడిస్తే, పార్టీనుంచి తప్పించారని ఆయన అన్నారు. అప్పుడు వైసిపిలో చేరి, అతివినయం చూసి వైసిపి ఎమ్మెల్సీ తీసుకుని వెంటనే గోడ దూకేసి టిడిపిలోకి చేరారని, నిజానికి ఆరోజు వైసిపిలో చేర్చుకోకపోతే మీ పరిస్థితి ఏమిటని భరత్ ప్రశ్నించారు. మీ చరిత్ర, మీ విశ్వసనీయత ఏమిటో అందరికీ తెలుసునని, ఎవరూ చరిత్రను మరిచిపోరని ఆయన అన్నారు. ఎర్రన్నాయుడు కూతురుగా టికెట్ టిడిపిలో టికెట్ ఇవ్వడం మీ రాజకీయ పునాది అనిభరత్ ఎద్దేవా చేసారు. వెన్నుపోటు పొడిచి పార్టీ మారడం ద్వారా పునాది ఏర్పడిందన్నారు.

**టీటీడీ బోర్డును తక్షణం రద్దు చేయాలి**

తిరుపతి తొక్కిసలాటపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి హైకోర్టు సీజే సుమోటోగా కేసు స్వీకరించి దర్యాప్తు చేయించాలి.తిరుపతి తొక్కిసలాట ఘటనకు టీటీడీదే పూర్తి బాధ్యత అని, అందుకే వెంటనే బోర్డును రద్దు చేయాలని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వమే బోర్డును రద్దు చేయాలని ఆయన తేల్చి చెప్పారు. అలాగే ఈ దుర్ఘటనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని.. హైకోర్టు సీజే కూడా ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించి తిరుమల పవిత్రతను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసినంత మాత్రాన నేరం మాఫీ కాదని రాజమహేంద్రవరం లో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీ భరత్ స్పష్టం చేశారు.

## నన్ను ఎమ్మెల్సీగా గెలిపించండి

**సమస్యలపై స్పందించి గళం వినిపిస్తా**

**గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బీవి శ్రీరామమూర్తి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బంధు మిత్రులు,క్లాస్ మేట్స్ మద్దతుతో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు అభ్యర్థి బీ.వి శ్రీరామమూర్తి చెప్పారు. సమాజంలో సమస్యలపై స్పందించే తత్త్వం గల తాను ప్రజా సమస్యలపై శాసన మండలిలో గళం వినిపిస్తానని శాసనమండలికి గల అధికారాలకు అనుగుణంగా స్పందిస్తానని ఆయన తెలిపారు.మార్చిలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేస్తున్న ఆయన స్థానిక గణేష్ చౌక్లోని ప్రెస్ క్లబ్లో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.విద్యార్థి దశలోనే సేవా కార్యక్రమాలు చేపట్టడం అలవాటుగా మారిందని,దివిసీమ ఉప్పెన సమయంలో సేవలు అందించి, వితరణ కార్యక్రమాలు చేశామని శ్రీరామమూర్తి చెప్పారు. ఎం ఏ పొలిటికల్ సైన్స్ చేసిన తనకు రాజకీయాలంటే చాలా ఇష్టమని, పార్లమెంట్ కి వెళ్లాలనే యోచన ఉండేదని అయితే కెరీర్ మీద దృష్టి పెట్టి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగంలో చేరానని చెప్పారు.స్వచ్ఛంద సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు కూడా కొనసాగిస్తూ వచ్చానని ఆయన తెలిపారు.పదవీ విరమణ తర్వాత పలు సమస్యలపై అధ్యయనం చేస్తూ స్పందిస్తున్నానని ఆయన చెబుతూ ఉదాహరణకు టిటిడి టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటకు పాలకమండలి పూర్తి బాధ్యత వహించాలని ఆయన విశ్లేషించారు. స్నేహితులు,క్లాస్ మేట్స్ సూర్యరామ ప్రసాద్, విఠోబాబా, సుబ్బారావు, ఐ శ్యాం సుందర్,సురేష్ కుమార్,జి పెంటయ్య, ఇజ్రాయిల్ రాజు, పీటర్ హెన్రి ఇమ్మానియేలు,విల్సన్ తదితరులు మాట్లాడుతూ ఉన్నది మాట్లాడే వ్యక్తిత్వం శ్రీరామమూర్తి దని చెప్పారు.తామంతా మద్దతు పలుకుతు న్నామని తెలిపారు. కాగా 1972లో జాంపేట లూథరన్ హైస్కూల్లో పదవ తరగతి పూర్తిచేసిన శ్రీరామమూర్తి 1972-74లో విటి జూనియర్ కాలేజీలో ఇంటర్ బైపీసీ పూర్తిచేసారు. ఆతర్వాత ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ పూర్తిచేసి, అనంతరం ఎం ఏ పాలిటిక్స్ చేసారు. చిన్నప్పటి నుంచి క్విజ్ , వక్తృత్వ పోటీల్లో పలు బహుమతులు గెలుచుకున్నారు. న్యాయ విద్య కూడా పూర్తిచేసి, హైకోర్టులో న్యాయవాదిగా నమోదయ్యారు.



## అన్న ప్రసాదం విరాళాల వెల్లువ

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం,మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం శని త్రయోదశి సందర్భంగా తైలాభిషేకములు ద్వారా రూ.4,52,590/-లు మరియు ఆన్ లైన్ మరియు క్యు ఆర్ పరోక్ష పూజలు ద్వారా రూ.3,80,800/-లు అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 45,150/-లు మొత్తం వెరసి రూ.8,78,540/- లు ఆదాయం వచ్చినది అని నల్లం సూర్య చక్రధరరావు, ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.



## చిన్నారి భువిక కుటుంబానికి ఆర్థిక సాయం

**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్:** మలికిపురం మండలం పడమటిపాలెం గ్రామం లో చిన్నారి తాడి భువిక కుటుంబ సభ్యులకు తాడి వారి సంక్షేమ సంఘము తరుపున కలిసి వారికీ మనోధైర్యం చెప్పి 20,500 ఆర్థిక సాయం అందించారు.ఈ సహాయాన్ని మాజీ సర్పంచ్ తాడి మురళీధర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మున్ మోహన్ రెడ్డి, సహాదేవ్, శ్రీను, రవీంద్ర, రాజేష్, నాగేశ్వరావు, రమేష్, రత్నరాజు, రాజబాబు, శ్రీనివాస్,శ్రీను, పేతురు, యోహాను, రవికుమార్, నాగభూషణం, రామకృష్ణ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన భవన నిర్మాణ కార్మికులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ హాల్ నిర్మించాలని శ్రీ భక్తాంజనేయ భవన నిర్మాణ కార్మికులు మండపేట నియోజకవర్గం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో శనివారం పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేను భవన నిర్మాణ కార్మికులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించి మీటింగ్ హాలు నిర్మించాలని సమస్యను వివరించారు. గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు, ఎలక్ట్రిషన్లు, ప్లంబర్ వర్కర్లు, తాపీ మేస్త్రిలు, పెయింటర్స్, గత ప్రభుత్వంలో చాలాసార్లు వినతిపత్రం అందజేసిన మా సమస్యలు పరిష్కారం లేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్మికుల సమస్యను పరిగణంలో తీసుకుని కమిటీ హాల్ నిర్మాణం స్థానం కేటాయించాలని శ్రీ భక్తాంజనేయ భవన నిర్మాణ కార్మికుల సంఘం రిజిస్టర్ అయిందని అన్ని విధాల కార్మికులకు సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ, రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవిల్లి రాంబాబు, శ్రీ భక్తాంజనేయ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు కర్రి తాతారావు, ఎలక్ట్రికల్ అధ్యక్షులు దేరా దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు గండి చంద్రశేఖర్, కార్యదర్శి లంక చందు, కాకరపర్తి శ్రీను, బండే సోమరాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ క్రీడలే ముద్దు కోడిపందాలు వద్దు

**- ఎమ్.పి.ఎమ్.ఎల్.ఏ. అధికారులు ఆధ్వర్యంలో కేరళను తలపించే ఆటల పోటీలు..**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి తీరాన ప్రకృతి రమణీయతతో అలరించే కోనసీమ ప్రాంత సంక్రాంతి సంబరాలను కేరళ తలపించే మాదిరిగా ఔత్సాహిక క్రీడాకారులను మరింత ప్రోత్సహించే విధంగా క్రీడా స్ఫూర్తితో ఈతలు పడవల పోటీలు నిర్వ హించడం జరుగుతోదని స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఆత్రే యపురం వద్ద స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు సారధ్యంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం బొబ్బ లంక అమలాపురం పెద్ద కాలువలో ఈతల పోటీలు పడవల పోటీలను పార్లమెంట్ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరా వు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అంత రించిపోతున్న క్రీడలకు పూర్వ వైభవం తీసుకుని రావాలని ఆకాంక్షలకు అనుగుణంగా స్థానికంగా ఈ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడ పోటీల్లో పాల్గొని క్రీడా ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు రాష్ట్ర ము ఖ్యమంత్రి ఆలోచనకు ఆశయాలకు అనుగుణంగా సనాతన సాంస్కృతి సాంప్ర దాయ క్రీడలను ప్రోత్సహించే దిశగా ఈ పోటీలు నిర్వ హి స్తున్నట్లు ఆయన తెలిపారు. 15 సంవత్సరాలలోపు వయసున్న బాలురు బాలికల విభాగాలలో నిర్వహించిన ఈతల పోటీలను వారి ప్రారంభించారు. అదేవి ధంగా పడవలపోటీలను ప్రారం భించారు. ఈ సందర్భంగా బాలురు బాలికలు ఈతల పోటీలలో లక్ష్యాన్ని నిర్దేశించు కుని క్రీడా ప్రతిభను చాటార న్నారు. ఈ పోటీలలో మగ వారి కంటే తామేమి తీసి పోమని మహిళా శక్తిని నిరూపించారన్నారు. యువత మంచి స్ఫూర్తితో ముందుకు వచ్చి సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయడంతో పాటు క్రీడలలో తమ సత్తాను చాటుకు శారీరక దారుడ్యా న్ని మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకో వాలన్నారు మూడు రోజులు పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలి పారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహే ష్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులందరూ భద్రతాపరంగా లైఫ్ జాకెట్లు సెక్యూరిటీ పరికరాలతో క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల్లో సంబ రాలతోపాటు ఔత్సాహిక క్రీడాకారులను మరింత ప్రోత్సాహాన్ని అందించేందుకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. ప్రభు త్వ పరంగా క్రీడల పట్ల మరిం త ప్రోత్సాహాన్ని అందించ డానికి కృషి చేయడం జరుగుతుందన్నారు తొలుతగా స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు క్రీడా పోటీలు నిర్వహణ సంబంధించి పూజాది కార్యక్రమాలు వేద పండితుల మంత్రో చ్ఛరణల నడుమ నిర్వహించి కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారం భించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ పి శ్రీకర్, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, డి రామకృష్ణ ఏ రామకృష్ణ కె వి సత్యనారాయణ రెడ్డి ము దునూరి వెంకటరాజు ఎంపీడీవో వెంకటరమణ తాసిల్దార్ టీవీ రాజేశ్వరరావు ఆర్గనైజర్ దండు శివ తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన భక్త సందోహం

**శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉత్తర ద్వార దర్శనం హుండీ లెక్కింపు**



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు ద్వారా శ్రీ స్వామి వారి సన్నిధిలో ఆదాయ వివరములు ప్రత్యేక దర్శనం (50/-) టిక్కెట్లు 9550 విశిష్ట దర్శనం (200/-) టిక్కెట్లు 4431 వేదాసిర్వచనం (1,116/-) టిక్కెట్లు 363 తులాభారం టిక్కెట్లు 7 కళ్యాణ కట్ట టిక్కెట్లు 219 లడ్డు ప్రసాదం విక్రయిం 29739 నిత్య అన్నదాన కార్యక్రమం నిమిత్తం 2,19,355/-లు శాశ్వత అన్నదాన కార్యక్రమం నిమిత్తం 1,24,348/-లు గోశాల విరాళం ద్వారా 3,653/- లు ఇతర విరాళం ద్వారా 10,010/-లు శ్రీ స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వారా వచ్చిన రుసుము 4,77,500/-లు శ్రీ స్వామి వారి విశిష్ట దర్శనం ద్వారా వచ్చిన రుసుము 8,86,200/-లు శ్రీ స్వామి వారి వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రుసుము 4,05,108/-లు శ్రీ స్వామి వారికి తులాభారం టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 350/- శ్రీ స్వామి వారి కళ్యాణ కట్ట టిక్కెట్ల ద్వారా వచ్చిన రుసుము 8,760/- శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము 4,46,070/-ఆన్లైన్ ద్వారా ఆదాయం 1,00,700/-మొత్తం రుసుము రూ: 26,82,054/- వచ్చిందని దేవాలయ ధర్మదాయ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు గత రెండు శనివారలు నుండి క్యులైనులో వేచి ఉన్న చంటి పిల్లలకు 200 లీటర్లు పాలు మరియు బిస్కెట్ ప్యాకెట్లు సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరిగింది అని కార్యనిర్వహణధికారి తెలియజేశారు.

## టిడ్కో వాసులకు తాగునీరు ట్యాంకర్‌ను సమకూర్చిన కల్వకొలను తాతాజీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పురపాలక సంఘానికి సంబంధించి 30 వార్డుల ప్రజలకు అల్లవరం మండలం బోడసకుర్రు-దేవర్లంక టిడ్కో గృహాలను ఇచ్చారు. టిడ్కో గృహాలను సందర్శించి నివాసం ఉంటున్న సమస్యలు తెలుసుకున్న చైర్మన్ వేములపాటి అజయ కుమార్ ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టారు. ఆ తరుణంలో జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ కాలనీ వాసులకు మంచినీటి ట్యాంకరు ద్వారా ప్రతి రోజూ మంచి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. హామీ ప్రకారం ఐదు వేల లీటర్ల తాగు నీరు ట్యాంకర్ ట్రాక్టరు ఏర్పాటు చేసి సరఫరా చేసే కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారికి మరో ప్రధాన సమస్య అయిన రోడ్డు మార్గాన్ని వేసే విధంగా కృషి చేయాలని తాతాజీని అడగడంతో కచ్చితంగా మన ఎంఎల్ఏ అయితా బత్తుల ఆనందరావు దృష్టికి తీసుకెళ్ళి, అధికారులను కలుస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకు లు నల్లా శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్ యేడిద శ్రీను, కంచిపల్లి అబ్బులు, ఆర్.డి.యస్.ప్రసాద్, పడాల నానాజీ, తిక్కా ప్రసాద్, ఆకుల సూర్యనారాయణ మూర్తి,కొప్పుల నాగ మానస, నల్లా వేంకటేశ్వర రావు, స్థానిక సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ-వెంకటేశ్వర రావు,అడపా దత్తుడు, కంకిపాటి వీరబాబు, కంకిపాటి గోపి, ఆకుల వీరబాబు,బృందావనం శ్రీనివాస్,తిక్కా సరస్వతి, సాధనాల మురళి, పప్పుల నానాజీ, పోలిశెట్టి కన్నా, గంగాబత్తుల కిషోర్, గెట్టం వీరు, పోలిశెట్టి మహేష్, పెదమల్లు మణికంఠ, గుబ్బల శేఖర్, సంసాని రవి మరియు జనసైనికులు, నాయకులు, టి డ్కో వాసులు రాయుడు సత్య రుషి,గారపాటి పండుబాబు, అప్పిరెడ్డి కృష్ణ మోహన్, గంగ్రోతు నరసింహారావు, నల్లా తాతాజీ, ఉప్పాడ నూకరత్నం,అప్పిరెడ్డి మాణిక్యంబ, పరమటరామ లక్ష్మి, వై. కుమారి, కె. లలిత,గారపాటిభాగ్యలక్ష్మి,మాచర్ల వెంకట లక్ష్మి, ఎన్. సత్యవతి పాల్గొన్నారు.

## ఉద్యమానికి ఇండియా కూటమి సన్నద్ధం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పార్లమెంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనిచో ఇండియా కూటమి మిత్ర పక్షాలతో కలిసి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి ప్రభుత్వం నాయకుల ఇంటిముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు శ్రీ కొండేటి చిట్టిబాబు శనివారం మామిడి కుదురు మండలం నగరం గ్రామంలో ఆయన స్వగృహం నందు పార్టీ కార్యాలయం లో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పీతల రామచంద్రరావు, సిపిఐ నాయకులు ఎన్ బుచ్చిబాబు, అమ్ ఆద్మీ పార్టీ నాయకులు నల్లి శ్రీనివాస్, మాల మహానాడు నాయకులు మణి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, యార్లగడ్డ రవీంద్ర, వంటెద్దు బాబి, అప్పన శ్రీరామకృష్ణ, పాలెపు ధర్మారావు, సరెల్ల ప్రసన్నకుమార్, అయితాబత్తుల సుభాషిని, మాచవరపు శివన్నారాయణ, వడ్డీ నాగేశ్వరరావు, ధోనిపాటి విజయలక్ష్మి ,కుడుపూడి శ్రీను, బొంతు రాజేంద్రప్రసాద్, దేవరపల్లి రాజేంద్ర బాబు ,కొండేటి వెంకటేశ్వరరావు, మొల్లేటి వెంకటేశ్వరరావు, సుగ్గు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కోడి పందాలు వద్దు సాంప్రదాయ సంక్రాంతి పండుగే ముద్దు..


**- పందెం రాయుళ్లను హెచ్చరించిన సీఐ.. - కోడిపందాలు నిర్వహణ ప్రదేశాలను పరిశీలించిన సిఐ పి దొర రాజు, ఎమ్మార్వో పి.తేజేశ్వరరావు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ సంక్రాంతి పండుగను సాంప్రదాయ సాంస్కృతిక కుటుంబ సమేతంగా జరుపుకోవాలని కోడి పందాలు, జూదాలతో కాదని సీఐ పి దొర రాజు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని గత సంవత్సరం గ్రామాలలో కోడిపందాలు నిర్వహించిన ప్రదేశాలను మండపేట రూరల్ సి ఐ పి దొరరాజు, తహసీల్దార్ పి తేజేశ్వరరావుతో కలిసి సందర్శించారు. గ్రామాలలో కోడిపందాలకు, పేకాటలకు మరియు ఇతర ఏ విధమైన అసాంఘిక కార్యక్రమాలకు అనుమతులు లేవన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇప్పటి వరకు కోడి పందాలు నిర్వహించే పాత నేరస్తులను 110 మందిని ముందస్తుగా బైండోవర్ చేసినట్లుగా తెలిపారు. అందరు సంతోషంగా అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా పండుగను జరుపుకోవాలన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని చొప్పెల్ల పంచాయతీ వద్ద ఆ గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య పారిశుధ్య కార్మికులకు శనివారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పారిశుధ్య నిర్వహణలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికులను గౌరవించుకోవడం మన కర్తవ్యం అన్నారు. ప్రతి కార్మికుడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పారిశుధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయరెడ్డి, గుమస్తా శ్రీనివాస్, సత్తిబాబు, సుదర్శన్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## అంబరాన్ని అంటిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు ప్రారంభం

**- ఉత్కంఠభరితంగా సాగిన ఈతల పోటీలు**
**ఆకట్టుకున్న రంగవల్లులు**
**- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** అంబరాన్ని అంటిన విధంగా సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈతల పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈతల పోటీలలో విజేతలకు పర్యాటక, సీమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే సత్యానందరావు లు విజేతలకు బహుమతులు అందజేశారు.

**విజేతలు :-** కిలోమీటర్ దూరం మహిళల ఈతల పోటీలలో మొదటి స్థానం శకుంతల దేవి (విజయవాడ), రెండవస్థానం కృష్ణ డింపుల్, మూడవ స్థానం సౌజన్య కైవసం చేసుకున్నారు. మరియు 55 సంవత్సరాల పైబడి మహిళల ఈతల పోటీలలో మొదటి స్థానం వై ఏసమ్మ, రెండవ స్థానం పి లక్ష్మి, మూడవ స్థానం నాగమణి నిలిచారు.అలాగే కిలో మీటర్ 45 సంవత్సరాల పైబడి పురుషుల ఈతల పోటీలలో మొదటి స్థానం పి శివ గణేష్ (సర్కిల్ ఇన్స్పెక్టర్), రెండవ స్థానం అప్పల నాయుడు, మూడవ స్థానం టి పి రావు నిలిచారు.అలాగే 45 సంవత్సరాల వయసు లోబడి పురుషుల ఈతల పోటీలలో మొదటి స్థానం సాయి నిహాన్, రెండవ స్థానం జగదీష్, మూడవ స్థానం బాల గంగాధర్ లు నిలిచారు.అలాగే 15 సంవత్సరాల వయసు లోబడి పిల్లల ఈతల పోటీలలో మొదటి స్థానం ఎం డి సిద్ధ, రెండవ స్థానం ఎస్ కె సాజామిన్,మూడవ స్థానం జే యశస్విని నిలిచారు. రంగవల్లుల పోటీలలో జి అమ్మాజీ (మొదటి స్థానం) కె సృజన (రెండవ స్థానం) టి ఆదిశ్రీ (మూడవ స్థానం) విజేతలుగా నిలిచారు. 100 మీటర్ల 30-45 సంవత్సరాల వయస్సు మహిళల ఈతల పోటీలలో మొదటి స్థానం - సింపుల్ కృష్ణ,రెండవ స్థానం - శకుంతల దేవి 100 మీటర్ 30-45 పురుషుల ఈతల పోటీలలో మొదటి స్థానం - తులసి చైతన్య రెండవ - కె నాగ కృష్ణ మూడవ స్థానం - శివ గణేష్ 100 మీటర్ల 45 సంవత్సరాల పైబడి పురుషులు మొదటి స్థానం - అప్పల నాయుడు, రెండవ స్థానం - వి శ్రీనివాసరాజు. మూడవ స్థానం - ఎం శ్రీనివాసరావ్ 100 మీటర్ల 45 సంవత్సరాల పైబడి మహిళల ఈతల పోటీలలో మొదటి స్థానం - ఏసుమణి రెండవ స్థానం - సీతారామమ్మ మూడవ స్థానం - పి లక్ష్మి అనంతరం ఆత్రేయపురం గోదావరి తీరంలో నిర్వహించిన పతంగుల పోటీలను ఎమ్మెల్యే సత్యానందరావు,ఆర్డీఓ శ్రీకర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణరెడ్డి, చిలువూరి సతీష్ రాజు, కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),ముళ్ళపూడి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, గుత్తుల రాంబాబు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## తాళ్ళరేవు కేశవ స్వామికి బంగారు నామం

**జొన్నలగడ్డ సూర్యనారాయణమూర్తి**

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్ళరేవు లోని కేశవపురంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కేశవ స్వామి దేవస్థానానికి స్వామివారికి సమర్పించడానికి కేశవపురం గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సూర్య నారాయణ మూర్తి 1.60 లక్షలతో తయారు చేయించిన బంగారు నామాన్ని అందజేశారు. వీటిని ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు పెద్దింటి శ్రావణ్ కుమార్, ఆలయ కమిటీ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేపకాయల రాజు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేపకాయల రాజు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంబాజీపేట సెంటర్ లో పలువురు పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. పట్టభద్రుల గళాన్ని శాసనమండలిలో వినిపించేందుకు పోటీ చేస్తున్నానని, పట్టభద్ర సోదర, సోదరీమణులు అందరూ నాకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ, ప్రైవేట్ ఉద్యోగుల, పట్టభద్రుల సమస్యలపై పోరాడే వ్యక్తిగా ఎమ్మెల్సీగా నన్ను ఎన్నుకోవాలని పట్టభద్రులను కోరారు. 2024వ సంవత్సరం డిసెంబర్ 12వ తేదీ నుండి ప్రత్యక్షంగాను, సోషల్ మీడియా వేదికగాను పట్టభద్రులను ఓట్లు అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.

### వడ్డె ఓబన్నలోని అసమాన పోరాట పటిమ,

## ధైర్య సాహసాలు నేటి తరానికి ఆదర్శం..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో వడ్డె ఓబన్న కీలకపాత్ర పోషించారని, పేద రైతులు, గ్రామస్తులు హక్కులను కాపాడటంలో ఓబన్న అసమానమైన పోరాటం చేశారని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. బిసి సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటం ప్రారంభానికి ముందు 1857లో భారతదేశంలోని బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా జరిగిన ప్రతి ఘటనలో వడ్డే ఓబన్న ముఖ్యపాత్ర పోషించారన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఒక అధ్యాయంగా నిలిచి, వడ్డే ఓబన్న లోని ప్రజాస్వామ్య విలువలు, ధైర్య సాహసలను ప్రజలకు తెలియచేయాలనే లక్ష్యంతో ఆయన జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహిచాలని నిర్ణయించడం శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. 1807 సంవత్సరం, జనవరి 11న నంద్యాల జిల్లా,సంజమల మండలంలో నొస్సం గ్రామంలో జన్మించిన వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకుల నుంచి పేద రైతులు, గ్రామస్తులు హక్కులను కాపాడటంలో అసమానమైన పోరాటం చేశారన్నారు. బ్రిటీష్ వారిపై వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటంలో వడ్డే, బోయ, యానాది, చెంచు వంటి ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులను భాగస్వామ్యం చేసుకుని ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ క్రమంలో తెలుగు



రాష్ట్రాల్లో ముఖ్యంగా వడ్డెర సంఘంలో ఆయనకున్న గౌరవం మరింత పెరిగి, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా, సామాన్యుల హక్కులు కోసం చేసిన పోరాటంలో గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఓబన్న పుట్టినరోజును కేవలం ఒక జయంతి కార్యక్రమంగా జరుపుకోకుండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర పోరాటంలో ధైర్య సహసాలు, ప్రజా ప్రయోజనం కోసం చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎం.లల్లి, కాకినాడ డివిజన్ సహాయ బీసీ సంక్షేమ అధికారి తేజోమూర్తుల వీరభద్ర ప్రసాద్, కార్యాలయ పర్యవేక్షకులు గోవాల సతీష్ కుమార్, సిబ్బంది కారపు సూర్య శివ ప్రసాద్, ఈశ్వరి, మధు, యేసురత్నం, హెచ్చబ్లూఓలు బహుదూర్, వై. కల్పన, పి. జయసుందరి తదితరులు పాల్గొన్నారు.

## మనం ధర్మంగా ఉంటేనే సమాజం బాగుంటుంది

**- కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** హిందూ బంధువులు అందరూ హిందూ ధర్మాన్ని విధిగా పాటించాలి, కాపాడాలి, మనం ధర్మంగా ఉంటేనే సమాజంలో అసలు హింస అనేది ఉండదని తద్వారా సమాజం సుఖ శాంతులతో బాగుటుందని అఖిల భారత యోగా ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలో మధ్య వీధి రామాలయం వీధి భజన మండలి నెల రోజులుగా నిర్వహిస్తున్న ధనుర్మాస నగర సంకీర్తన భక్త జనానికి శనివారం ఉదయం 6 గంటలకు ప్రోత్సాహక బహుమతులను అందించి కొందరు ముఖ్య భక్తి ప్రచార కార్యకర్తలను శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా జ్యోతుల శ్రీనివాసు ప్రసంగించారు. ప్రజలు ప్రతీ ఒక్కరూ తమ విధిని పాటిస్తూ, ఎవరైతే ధర్మాన్ని కాపాడతారో వారు మోక్షాన్ని పొందడానికి అవకాశం ఉంటుందని మన భగవద్గీత బోధిస్తోందని, అందువల్ల మన ధర్మాన్ని పాటిస్తూ కాపాడుతూ ఉండాలని శ్రీనివాస్ పిలుపును ఇచ్చారు. మీ వ్యక్తిగత స్వార్థం, మన సమాజం కోసం ఈ ప్రపంచం బాగుండాలనే భగవత్ సత్సంకల్పంతో నెల రోజులుగా రోజూ ఉదయం 4 గంటలకే పిల్లలు, యువత, పెద్దలు, వృద్ధులు అందరూ కలిసి శ్రీ సీతారామాలయం నుంచి బయలుదేరి ఘోరమైన చలిలో సైతం గ్రామం అంతా సంచరిస్తూ నగర సంకీర్తన చేస్తూ భక్తి భావాన్ని వ్యాప్తి చేయడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. మీ ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తారని తన ఆశా భావాన్ని జ్యోతుల శ్రీనివాసు వ్యక్తం చేశారు. ఇకపై కూడా ముందు ముందు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యకలాపాలను మరింతగా చేపడుతూ మీకు సేవ చేసుకునే



అవకాశం నాకూ కల్పించాలని జ్యోతుల శ్రీనివాసు కోరారు. నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్ మాట్లాడుతూ శంఖవరం గ్రామం నందు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ధనుర్మాసంలో నగర సంకీర్తన కార్యక్రమం చేయడం చాలా గర్వంగా ఉందని, ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రతి ఒక్కరూ నగర సంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. నగర సంకీర్తన భజన మండలి సభ్యులను సన్మానించి, విద్యార్థులకు విలువైన భగవద్గీత దైనందిని (దినచర్య) పుస్తకాలను, జ్ఞాపికలను బహుమతులను బహుకరించిన సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల గంగభవాని, శ్రీనివాసు దంపతులను శంఖవరం గ్రామం, నగర సంకీర్తన మండలి తరఫున పర్వత సురేష్, గ్రామ ఆర్.ఎస్.ఎస్. అధ్యక్షులు జట్లా లక్ష్మణరావు, కర్రి అమ్మాజీ, సూరకాసుల యశోద, మిగతా భక్త సమాజం సభ్యులూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సకిరెడ్డి పాపారావు, సింగులూరి సత్యనారాయణ, బిరుదల బాబురావు, సకిరెడ్డి నాగు, పెనుపోతుల చక్రరావు, సకిరెడ్డి సుబ్బారావు, మరోతి సూరిబాబు, కుర్రే మాణిక్యం, కోన అర్జునరావు, పిల్లా సత్యనారాయణ, కర్రి సత్యనారాయణ, కర్రి నూకరాజు, పేకేటి నారాయణరావు, కోన చిన్నారి, కొన నాగమణి, పాలపర్తి రాములు, పేకేటి వీరమణి, మేకల వీరసూర్యకళ, వెదురుపాక గంగ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**తాళ్లరేవు తహసీల్దార్ పి.త్రినాధరావు**

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో సాంప్రదాయ సంక్రాంతి జరుపుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ పీ త్రినాధరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, జూద క్రీడలు నియంత్రణకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యాలయాన్ని సందర్శించిన చంద్రశేఖర్



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ శనివారం స్థానిక రాజగోపాల్ సెంటర్ నందు ఉన్నరామచంద్రపురం నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ స్థితిగతులను పరిశీలించి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలిశెట్టి చంద్రశేఖర్ మీడియా అసోసియేషన్ ను ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు యూనియన్ గా ఏర్పడి పని చేయడం అనేది గొప్ప అంశమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. యూనియన్ సభ్యుల సంఖ్యాపరంగా దినదిన ప్రవర్తమానంగా అభివృద్ధి చెందాలని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. నూతన యూనియన్ ప్రజల పక్షాన సమస్యలను వార్తలగా అందించడం ద్వారా ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా ఉన్నత స్థానంలో నిలవాలని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. మీడియా అసోసియేషన్‌కి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,ఈ సందర్భంగా చంద్రశేఖర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ వెంట పోలిశెట్టి పెద్దబాబు, జనసేన యువజన అధ్యక్షుడు మట్ట దుర్గారావు,జన సైనికుడు ఫాజిల్,అక్కిరెడ్డి శ్రీనివాస్,తాడిమల్ల సత్తిబాబు,సచివాద శ్రీహరి పంతులు,సలగల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

**ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు**

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అనేక ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా సొసైటీల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు. తాళ్ళరేవు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి శ్రేణుల సమావేశం కట్టా త్రిమూర్తులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తాళ్ళరేవు సొసైటీ అధ్యక్ష పదవికి జనసేన రెండు సంవత్సరాలు, తెలుగుదేశం పార్టీకి మూడు సంవత్సరాలుగా నిర్ణయం చేశారు. సొసైటీ అధ్యక్ష పదవికి విళ్ల వీర, తెలుగుదేశం పార్టీ నుంచి జక్కల ప్రసాద్ లను ఎమ్మెల్యే సమక్షంలో ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం



నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు గుత్తుల సాయి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, కట్టా త్రిమూర్తులు, ఉంగరాల వెంకటేశ్వరరావు, మందాల గంగ సూర్యనారాయణ ఇతర కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారులో ముగ్గురు మృతి

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భీమవరం పట్టణమునకు చెందిన కరిమిశెట్టి సత్య నాగ మధు, కరిమిశెట్టి శివన్నారాయణ అతని భార్య దివ్య తేజస్విని, చవాకుల శ్యాం ప్రసాద్ అతని భార్య అనంతలక్ష్మీ, అతని తల్లి అమ్మాజీ కుటుంబ సమేతముగా అన్నవరం దైవ దర్శనం నిమిత్తం నిమ్మగడ్డ ధనుష్ యొక్క ఏపీ 40 డిపి 4779 నెంబర్ గల ఎర్టిగా కారు మీద భీమవరం నుండి



అన్నవరం వస్తుండగా మార్గ మధ్యలో కత్తిపూడి ఫ్లై ఓవర్ వద్దకు వచ్చేసరికి ఫ్లై ఓవర్ పై అజాగ్రతగా, పార్కింగ్ చేసినటువంటి లారి నెంబర్ టిఎస్ 08 యుబి 3366 నెంబర్ గల లారీని వెనుక నుండి గుద్దుట వలన కారులో ప్రయాణిస్తున్న కరిమిశెట్టి శివన్నారాయణ అతని భార్య దివ్య తేజస్విని, చవాకుల శ్యాం ప్రసాద్ అనువారలకు బలమైన గాయాలు తగిలి చనిపోగా, మిగిలిన వారికి రక్తపు గాయాలు అయినవి. క్షతగాత్రులను తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం నిమితం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది. పై సంఘటన మీద అన్నవరం ఎస్ఐ కేసు నమోదు చేయగా, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రత్తిపాడు వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### పంచాయతీ సిబ్బందికి

## సంక్రాంతి కానుకలు పంపిణీ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం గ్రామ పంచాయతీ సిబ్బందికి సంక్రాంతి కానుకలను పంచాయతీ పాలకవర్గం పంపిణీ చేసింది. ప్రతీ ఏటా సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, తాగు నీటి సరఫరా, విద్యుత్ సౌకర్య నిర్వహణా సిబ్బందికి దుస్తులను సంక్రాంతి కానుకలుగా ఇచ్చే సంప్రదాయాన్ని ఈ ఏడు కూడా సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, ఉపసర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు, పాలకవర్గం కొనసాగించింది. సుమారు 30 మందికి పైబడిన సిబ్బందికి శనివారం ఉదయం దుస్తులు, బట్టల సబ్బులనూ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా మాట్లాడుతూ... పంచాయతీలోని ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తూ ఉన్నట్టే పంచాయతీ సిబ్బంది అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షుడు దారా వెంకట రమణ, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ శ్రేణుల నేతలు, శంఖవరం మండలం ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, వెదురుపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో సంక్రాంతి సంబరాలు

**- రైతులకు సత్కారం - క్రైస్తవ మిషనరీ స్కూల్‌లో నిర్వహించడం గర్వకారణం**

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రైస్తవ మిషనరీ పాఠశాలలో తెలుగు సాంప్రదాయాలను హిందూ సంస్కృతి కార్యక్రమాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగను నిర్వహించడం ఎంతో గర్వకారణమని మండపేట ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట సెయింట్ ఆన్స్ స్కూల్లో శనివారం సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను తలపించేలా పండుగ వాతావరణం లో ఈ వేడుకలు నిర్వహించారు.స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ సినీ జోస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. తొలుత స్కూల్ విద్యార్థులు సాంప్రదాయబద్ధంగా ఆయనకు స్వాగతం పలికారు. బ్యాండ్ మేళతాళాలతో ఆయనను వేదిక వద్దకు తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాన చిన్నతనంలో తన తండ్రి దివంగత సర్దార్ వేగుళ్ళ వీర్రాజు కాకినాడలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చేర్పించారన్నారు. మూడు రోజులు పాటు అక్కడ తాను చదువుకున్నానని తన తల్లి అమ్మమ్మలు బెంగతో తనను అక్కడి నుంచి తీసుకువచ్చేసారని ఆనాటి విశేషాలను వివరించారు. తాను కూడా మిషనరీ స్కూల్లో చదివిన వాడినని పేర్కొన్నారు. క్రైస్తవ మిషనరీ స్కూల్లో హిందూ



సాంప్రదాయాలను సంస్కృతిని గౌరవిస్తూ ఈ వేడుకలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. గంగిరెద్దులు, రంగవల్లులు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ షిబా , వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియా, యస్ట్రీసా, విజయ, అర్ సి ఎం చర్చ్ ఫాదర్ రత్నాకర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

### - తహసిల్దార్ ఎం.మెరికమ్మ

**కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్:** చాగల్లు మండలంలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ ఎం. మెరికమ్మ అన్నారు. ఈ మేరకు శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఏపీ హైకోర్టు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో కోడి పందాలు,గుండాట,పేకాట క్లబ్బులు నిర్వహించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని మెరికమ్మ హెచ్చరించారు.

గ్రామంలో కోడిపందాలు పేకాటలో నిర్వహిస్తే పోలీసులతో పాటు స్థానిక విఆర్ఓకి ,గ్రామ సచివాలయ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను ఆమె సూచించారు.



### మండలంలో
## పలు కుటుంబాల పరామర్శ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం, మిర్తిపాడు గ్రామంలో వాకలపూడి రామకృష్ణ తల్లి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలు సుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరా మకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మిఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..




విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


# పోలవరం ప్రాజెక్టుకు లక్ష కోట్లు కేటాయించాలి

## నిర్వాసితుల సమస్యలపై సమగ్ర చర్చ జరిపి సమీక్షించాలి
## స్టాండింగ్ కమిటీకి ఆదివాసీ మహాసభ వినతి పత్రం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



పోలవరం ప్రాజెక్టు పనులపై సమీక్ష నిర్వహిస్తున్న పార్ల మెంటరీ స్టాండింగ్ కమిటీ నిర్వాసితుల సమస్యలపై కూడా సమీక్ష నిర్వహించాలని, ప్రాజెక్టు నిర్మాణానికి లక్షకోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభు త్వానికి నివేదించాలని ఆది వాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్య నారా యణ డిమాండ్ చేసారు.ఈ మేరకు రాజ మహేంద్రవరంలో స్టాండింగ్ కమిటీ ప్రతినిధులను కలిసి వినతి పత్రం అందచేసారు. అనంతరం దిరాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలపై కూడా సమగ్ర చర్చ జరిపి సమీ క్షించాలని ఆదివాసీ మహాసభ విజ్ఞప్తి చేస్తుందన్నారు. భూసేకరణతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా 2014 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త భూసేకరణ చట్ట ప్రకారం చేపట్టాలని కోరారు. మొత్తం నిర్వాసిత గ్రామాలందరికి పరిహారం చెల్లించిన తరువాత మాత్రమే ఖాళీ చేయించి ప్రాజెక్టు పనులు చేపట్టాలని డిమాండ్ చేసారు. హైకోర్టు ఆదేశాల మేరకు 276 ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం చెల్లించాకే ఆర్ అండ్ కాలనీలకు తరలించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు 11 లక్షల 66 వేలు, గిరిజనేతరులకు 10 లక్షల 75 వేలు లెక్కకట్టి చెల్లించాలన్నారు. గిరిజనులకు 13 లక్షల 60 వేలు చట్ట ప్రకారం చెల్లించాల్సి ఉండగా గత కొన్ని రోజులుగా వారి ఖాతాల్లో సగం మాత్రమే అంటే 6 లక్షల 86 వేలు మాత్రమే జమచేస్తున్నారని మిగిలిన సగం ఎప్పుడు చెల్లిస్తారో నిర్వాసి తులకు చెప్పకపోవడం దారుణమన్నారు.కాగ్ నివేదిక పేర్కొన్న విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పోలవరం ప్రాజెక్టు విషయమై అవగాహన ఒప్పందం లేదు.

పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ వెంటనే కేంద్రానికి నివేదించి అవగాహనా ఒప్పందం కుదుర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో ఆదివాసీ జెఎసి నాయకులు తెల్లం శేఖర్, అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు గడుతూరి చిన్నారావు, అరగంటి వీరభద్రారెడ్డి, కెచ్చెల రెడ్డి, జక్కల పాండవులు, మద్దిపాటి సతీష్, పోశమ్మ, ప్రేమగిరి వెంకటేశ్వర రావు,ఏలూరు జిల్లా నుండి పూనెం విష్ణు, మిడియం వెంకటేష్,ముచ్చిక రంజిత్ కుమార్,చెదల నాగిరెడ్డి,కుంజం వెంకట రమణ, అన్నిక బాపనమ్మ, యలగడ నాగేశ్వరరావు, రా యుడు ప్రసన్న, కె.నాగమణి, ఆర్.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

### సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను బాధితులకు
## స్వయంగా అందచేసిన బత్తుల వెంకటలక్ష్మి





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
రాజానగరం నియోజకవర్గ సీతానగరం మండలంలోని పలు గ్రామాల్లో బాధితులకు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పత్రాలను బాధిత కుటుంబసభ్యులకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఇనుగంటివారిపేట గ్రామానికి చెందిన మునుపాటి కాశీ విశ్వనాధంకు రూ.22000/- విలువైన సి ఏం ఆర్ ఎఫ్ చెక్కును, దార్ల దుర్గామణి కి రూ.20000/- విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును, బొబ్బిల్లంక గ్రామానికి చెందిన కాకర్ల ఝాన్సీ రాణికి రూ.51612/- విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని పేదల వైద్యానికి అయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని అందచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందచేయడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించు కున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులను తిరిగి వారికి అందచేస్తున్నారని తెలిపారు. వైద్య ఖర్చులకు అయ్యే వ్యయం పేదలకు భారం కాకూడదనేది తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం:బత్తుల
### -పంచాయతీలే ప్రగతికి కొమ్మలు




**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి పనిచేద్దామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బత్తుల బలరా మకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. వివిధశాఖల వారీగా అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారిణి గౌరీదేవి మాట్లాడుతూ మండలంలో ఇప్ప టివరకు సుమారు 15,300 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, ఇంకా సుమారు నాలుగువేలు 800 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించవలసిఉందన్నారు. ఉద్యాన శాఖఅధికారిణి రిని మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా మామిడి,కొబ్బరి తోటలకు ఇన్సూరెన్స్ ఇస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. గృహనిర్మాణశాఖ అధికారి రమణ మాట్లాడుతూ 2014-19 మధ్యలో అసంపూర్తిగా నిర్మించిన గృహాలు మార్చిలోగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు రావన్నారు. అర్బన్ లో నూతనంగా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు సర్వే 2.0 లో నమోదు చేయిం చుకోవాలని, వారికి కేంద్రం లక్ష యాభై వేల రూపాయలు, రాష్ట్రం లక్ష రూపా యలు, ఎన్ఆర్ ఈజీ ఎస్ 25 వేల రూపాయలు నిధులు సమకూరు స్తుందన్నారు.పం చాయ తీలే ప్రగతికి పట్టు కొమ్మలు అన్న లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల బలోపేతానికి నిధు లను భారీగా ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, మండల ప్రత్యేక అధికారి మల్లి కార్జునరావు, జడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బొరుసు నాగమణి, స్వర్ణ కుమారి, సర్పంచులు, ఎంపీటీసీలు, వివి ధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ వాలంటీర్ ఆడపడుచుల్ని కాపాడండి

- *చంద్రబాబు ప్రజలను అబద్దాలతో మభ్యపెట్టే పద్ధతిని మానుకోవాలి*
- *జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టికె విశ్వేశ్వర రెడ్డి*

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
శనివారం రాజమండ్రి స్థానిక కోరుకొండ రోడ్డు రాజా థియేటర్ ఎదురుగా గల మునిసిపల్ కాలనీ గ్రౌండ్ మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, పిసిసి సభ్యులు అబ్దుల్లా షరీఫ్ లతో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఎలక్షన్స్ జరిగిన ఏడు నెలల తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ సచివాలయాల మీద, వార్డు సచివా లయాల మీద సమీక్షా సమావేశం నిన్న ఏర్పాటు చేశారు.ఏడు నెలల తర్వాత ఈ సచివాలయాలు గుర్తుకు వచ్చినందుకు చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతూ,సచివాలయాల్లో రాష్ట్రవ్యాప్తంగా 1,27,000 మంది సెక్రటరీలుగా సచివాలయంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్నారు.అలాగే రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 70 వేల మంది వాలంటీర్లు చేస్తూ ఉన్నారు. ఈ సమీక్ష సమా వేశంలో చంద్రబాబు నాయుడు సచివాలయంలో పనిచే స్తున్న పర్మినెంట్ ఉద్యోగస్తుల గురించి మాత్రమే మాట్లా డారు కానీ వాలంటీర్ల గురించి ఊసే ఎత్తలేదు. పాత ప్రభుత్వం 2 లక్షల 70 వేల మంది వాలంటీర్లకు నెలకు ఒక్కరికి 5000 చొప్పున జీతం ఇచ్చేవారు. అందులో రెండు లక్షల మంది ఆడపిల్లలు ఉన్నారు. 70000 మంది మగవారు ఉన్నారు. ఇచ్చిన 5000 రూపాయలను ఇంట్లో గడుపుకోవడానికి వాడుకుంటూ వారు చిన్న బండి కొనుక్కొని విధులను నిర్వహించేవారు. ఆ బండి ఇన్స్టా ల్మెంట్ల పైన కొనుక్కొని ఫైనాన్స్ కట్టుకునేవారు. ఇప్పుడు




వారికి జీతాలు లేక వీధిని పడ్డారు, చంద్రబాబు నాయుడు ఎలక్షన్ ముందు ప్రచారంలో పాత ప్రభుత్వం మీకు 5000 ఇస్తుంది, నేను ముఖ్యమంత్రి అవ్వగానే 10,000 ఇస్తాను, మీరు ఏమీ కంగారుపడకండి ఉద్యోగ భద్రత కల్పిస్తాను, అని చెప్పారు, ఆ మాటలు రాష్ట్ర ప్రజలందరూ విన్నారు, మీకు 5000 ముష్టి పడేస్తున్నాడు జగన్ అని చెప్పి నేను వచ్చిన తర్వాత ఒక్కొక్కరికి పదివేల రూపాయలు ఇస్తాను, ఉద్యోగ భద్రత కల్పిస్తాను అని ప్రగల్భాలు పలికారు. చంద్రబాబు నాయుడు పలికిన ప్రగల్భాలు అన్ని ఎక్కడికి పోయాయో తెలియట్లేదు.ఇచ్చే 5000 పోయే ఇస్తానన్న 10000 పోయే వాలంటీర్లకు ఉద్యోగం ఉందో లేదో తెలియట్లేదు దిక్కుతోచని పరిస్థితుల్లో వాలంటీర్లు ఉన్నారు. ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎప్పుడు మాట్లాడినా ఈ రాష్ట్రంలో ఉన్న ఏ ఆడపిల్లకు గాని ఆడపడుచు గాని ఏ అన్యాయం జరిగినా సరే నేను ఉన్నానని ముందుకు వస్తా అంటారు.అయ్యా పవన్ కళ్యాణ్ రెండు లక్షల మంది ఆడపిల్లలు రోడ్డున పడ్డారు మీ కంటికి ఈ విషయం కనబడట్లేదా వారి గురించి మీరు నోరు విప్పట్లేదు వారి గురించి మాట్లాడట్లేదు కనీసం చంద్రబాబు నాయుడు కైనా చెప్పడం లేదు మరి (వాలంటీర్) ఆడపిల్లల్ని ఈ విధంగా వదిలేయడం మీకు ఎంతవరకు సబబు. రాష్ట్రంలోని నిరు ద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రతి ఒక్కరికి 3000 రూ పాయలు ఇస్తారని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు వాగ్దానం చేశారు. అది ఎక్కడికి పోయిందో తెలియట్లేదు. సమీక్షలు చేసినంత మాత్రాన ప్రజలకు, నిరుద్యోగ యువతకు ఒరిగేది ఏమీ ఉండదు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన అబద్ధపు వాగ్దానాలు వల్ల రాష్ట్ర ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఎలక్షన్స్ కి ముందు ప్రచారంలో డప్పులు కొట్టి ఇంట్లో నిద్రిస్తున్న ప్రజలను కూడా లేపి సూపర్ సిక్స్ గురించి ఊదరగొట్టి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న తర్వాత ఏడు నెలలు అయినా ఏ ఒక్క సూపర్ శిక్ష పథకం కూడా అమలు కావడం లేదు. బుడ్డి దీపం లాగా సంవత్సరానికి ఒక సిలిండర్ ఇచ్చి ఇవే సూపర్ సిక్స్ అన్నట్టుగా కూటం ప్రభుత్వం పాలన ఉందని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ని చంద్రబాబు పొగడడం తప్ప రాష్ట్రా ప్రజలకు మీరు ఎటువంటి పథకాలను అమలు పరచడం లేదు చంద్రబాబు నాయుడు ప్రజలను అబద్దాలతో మభ్యపెట్టే పద్ధతిని మానుకోవాలని టి కె విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు వస్తున్నదని అన్నారు.

### జగనన్న కాలనీల
## పేరు మార్పు తగదు

### - మాసా రామ్ జోగ్ మండిపాటు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



యావత్ ప్రపంచంలోనే ప్రతి పేదవానికి సొంత ఇల్లు అనేది ఒక కల అని ,కానీ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల కల్ల కారాదని ,2019 ఎన్నికల ముందు జగనన్న చేసిన పాదయాత్రలోనే నిర్ణయించుకొని ప్రపంచంలో ఎక్కడా కని విని ఎరుగని రీతిలో ఒకేసారి 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు రూపాయలు 76 వేల కోట్లతో ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి,సుమారు 17 వేల జగనన్న కాలనీలను ఈ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నెలకొల్పారని,అలాగే అంతటితో ఆగకుండా ప్రతి ఇంటి నిర్మాణానికి రూపాయలు 1,80,000 మంజూరు చేశారని, కానీ సామెత చెప్పినట్లు ఎవరో సంసారం చేసి పిల్లలను కంటే ఆ సామర్థ్యం లేని ఇంకెవరో ఆ పిల్లలకి తండ్రిని నేనే అని అన్నాడట అనే చందంగా ఉంది. ఈ కూటమి ప్రభుత్వం తీరు. అధికారంలోకి వచ్చి 100 రోజులు గడవకుండానే ఇచ్చిన మాట ప్రకారం 150,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దని , కానీ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ఇచ్చిన హామీలను మరిచిన ఈ కూటమి ప్రభుత్వం.. అతి త్వరలోనే ప్రజాగ్రహానికి లోను కాక తప్పదని పర్యవసానం తొందర్లోనే అనుభవిస్తారని వైయస్సార్సీపి రాజమహేంద్రవరం ఎస్సీ సెల్ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు మాసా రామ్ జోగ్ హితవు పలికారు.

### ది ఏ.పి స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్
## 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
బాపూజీ నగర్, సిద్ధు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు బి.ఎం.పి రాజమండ్రి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ బీ.ఎం.పి వ్యవస్థాపక అధ్యక్షులు లంక సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమ్మా శ్రీనివాస్,ఆకాశం గౌరీష్ బాబు, ఎస్ కె ఇమామ్, కన్నా బత్తుల శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా నాయకులు పక్కుర్తి సత్యనారాయణ, దబ్బాడ రాంబాబు, కె.వి.ఎస్.ఆంజనేయులు, ఎం.వి.వి. సత్యనారాయణ, రాజమండ్రి రూరల్ కమిటీ నాయకులు ఎస్.కె. సిద్ధు,పి.వి. వెంకటేశ్వరరావు, ఆర్. ఈశ్వర్ ప్రభు, రూరల్ కమిటీ సభ్యులు వి.వి.రమణ, బి. సరోజిని దేవి, కె. నాగమణి,కె. రవికుమార్, ఎస్.వి.మోహన్, టి.సూర్య కృష్ణ,టి. వెంకటేశ్వరరావు,జి. శ్రీనివాస్,ఎమ్. సింహాద్రి నాయుడు పాల్గొన్నారు.

### సాంప్రదాయాబద్ధంగా
## రోటరీ ఐకాన్స్ సంక్రాంతి సంబరాలు

- కఠోర శ్రమతోనే ఆ ఘనత సాధించా
- 'ఐకాన్స్' సన్మానాన్ని గౌరవంగా భావిస్తా వండర్ విమన్ శ్యామల

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రెండేళ్ళ పాటు కఠోర శ్రమతోనే తాను విశాఖపట్నం నుండి కాకినాడ వరకు 150 కిలోమీటర్లు సముద్రాన్ని 7 రోజుల్లో ఈదిన రికార్డ్ సాధించానని వండర్ విమన్ గోలి శ్యామల అన్నారు. రోటరీ క్లబ్ అఫ్ రాజమండ్రి ఐకాన్స్, సామ్రాజ్య ద సిల్వర్ కింగ్ డమ్, శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర, అఖి మీడియా సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక పాత సోమాలమ్మ గుడివీధిలో గల ఐకాన్ రైజ్ బిల్డింగ్స్ వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తెలు గుదనం ఉట్టిపడేలా సాంప్రదాయబద్ధంగా ఉత్స వాలను నిర్వహించారు. ఐదేళ్ళ లోపు పిల్లలకు భోగిపళ్ళు(వెండితో తయారు చేసినవి) వేశారు. 70 మందితో జానపదం గాన నృత్యాలతో గొబ్బెమ్మలు ఏర్పాటుచేసి, భోగి మంట వేశారు. ఈ సందర్భంగా ప్రముఖ స్విమింగ్ లేడీ గోలి శ్యామల, ఆమె తల్లి దండ్రులు కలంటే వెంకట్రాజు, సీతాలక్ష్మి దంప తులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోలి శ్యామల స్పందిస్తూ రోటరీ ఐకాన్స్ తనను సత్కరించడాన్ని గౌరవంగా భావిస్తానన్నారు. సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తన తండ్రి ప్రోత్సాహంతోనే తాను చరిత్రలో నిలిచిపోయేలా ఈ ఘనత సాధించానన్నారు. బీచ్లను సందర్శించే దిగిన వారు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సముద్ర అలల వేగాన్ని అంచనా వేయడం కష్ట మన్నారు. నీటిలో గనుక పడితే లేవడానికి ఎటువంటి ఆధారం దొరకదని, ఈత వచ్చినా సరే







సరైన గైడెన్స్ లేకుండా సముద్రంలో ఈతకువెళ్ళడం చాలా ప్రమాదకరమన్నారు. చార్టర్ ప్రెసిడెంట్ తీగల రాజా మాట్లాడుతూ రొటేరియన్ మహిళా సభ్యులు అంతా కలిసి ఈ కార్యక్రమాన్ని సాంప్ర దాయ బద్ధంగా నిర్వహించారని, సహకరించిన సామ్రాజ్య, అఖి మీడియా, శ్రీరాధకృష్ణ కళాకేంద్రం సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. పాడి, పంటలు సమృద్ధి చెంది రైతాంగం సుఖ సంతోషాలతో జీవిం చాలని ఆకాంక్షించారు. ఐకాన్స్ అధ్యక్షులు ఇమ్మణి వెంకట్ మాట్లాడుతూ పిల్లలకు భోగిపళ్ళు వేయడం అనేది వారికి జీవితాంతం గుర్తు ఉంటుందన్నారు. వెండితో రేగిపళ్ళు తయారు చేసి వేయడం జరిగిందన్నారు. తన కృషితో వండర్ విమెన్ గా నిలిచిన శ్యామలను సత్కరించుకోవడం అనంద దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రాజా, కార్యదర్శి ఉదయగిరి సురేష్, కోశాధికారి దేవి, సంయుక్త కార్యదర్శి వంశి, దావూద్, వెంకన్నబాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### 22 కోట్లతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి
## బడ్జెట్ ఆమోదం : బత్తిన



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
కోరుకొండ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమా

### - మిగులు బడ్జెట్ 33వేలుగా అంచనా

వేశంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 21 కోట్ల, 95లక్షల, 3వేల, మూడు వందల రూపా యలతో అంచనా బడ్జెట్ ను ఆమోదించినట్లు మండల అభివృద్ధి అధికారి బత్తిన అశోక్ కుమార్ తెలిపారు.

మిగులు ఆదాయం 33వేలుగా తేల్చారు. అదే విధంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి మిగులు బడ్జెట్ 22,817 రూపాయలుగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, మండల అభివృద్ధి అధికారి బత్తిన అశోక్ కుమార్, ఎంపీపీ వుల్లి సూర్య కుమారి బుజ్జి బాబు, వైస్ ఎంపీపీ నాగమణి, స్వర్ణకుమారి, సర్పం చులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగపట్నంలో సంక్రాంతి సంబరాలకు కంబాల లక్ష రూపాయలు భారీ విరాళం



**కోరుకొండ విశ్వం వైయస్ న్యూస్ :** కోరుకొండమండలం శ్రీరంగపట్నంలో సంక్రాంతి సంబరాల ఉత్సవాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు భారీ విరాళాన్ని శనివారం అందజేశారు. శ్రీరంగపట్నంలో రైజింగ్ వారియర్స్,రామాలయ,గౌరీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గౌరీచౌక్ వద్ద ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆటల పోటీలు, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలియజేయడంతో కంబాల వెంటనే స్పందించి లక్ష రూపాయలు భారీ విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశానన్నారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ శ్రీరంగపట్నం గ్రామం అంటే నాకు ఎంతో ఇష్టమని,తన సొంత కుటుంబం లాంటిదని, అక్కడి ప్రజల్లో భక్తిభావాలు చాలా ఎక్కువ అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేనసభ్యులు, బీజేపీనాయకులు మామిడి అయ్యప్ప,ఇనకోటి బాపన్నదొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, కమిటీ సభ్యులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమహాసభలను జయప్రదం చేయండి



**సీతానగరం, విశ్వం వైయస్ న్యూస్ :** ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరగబోయే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని, అందుకు విరివిగా విరాళాలిచ్చి సహకరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి వేణు కోరారు. శనివారం సీతానగరం సంత బజార్లో ప్రచారం చేస్తూ విరాళాలు సేకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర మహాసభలను పురస్కరించుకుని గత మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలు, ప్రజల పోరాటాలు, విజయాలు, వైఫల్యాలు సమీక్షిస్తారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రెడ్డి లక్ష్మునాయుడు, రెడ్డి రమణమూర్తి, జి.వెంకటరమణ, ఆర్.రాము, బి.అప్పారావు, వై.రామారావు పాల్గొన్నారు.





### టీటీడీ ఆధ్వర్యంలో
## సామూహిక కుంకుమార్చన





**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 7వ తేది నుండి 11 వరకు ప్రత్యేక భజన ప్రవచన కార్యక్రమాలను నిర్వహించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మ ప్రచారక్ డి పద్మరాజు శర్మ, టీటీడీ పురాణ పండితులు చల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శరభవరం శ్రీ రామాల యంలో ప్రత్యేక భజన ప్రవచన కార్యక్రమాలను నిర్వ హించారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చకులు డి శ్రీరామచంద్రమూర్తి శర్మ ఘనంగా జరిపించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి భక్తులకు వివరించారు. ముక్కోటి ఏకాదశి, కుంకుమ పూజల విశిష్టతను భక్తులకు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో సేవా భావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు ఆలయ పూజారులు నక్కా శ్రీను, ముర్ల పండయ్య, లక్ష్మీ స్థానిక భజన బృంద సభ్యులు పలువురు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

### బి. జె. పి కూనవరం మండల
## అధ్యక్షులు గా కరక పవన్ కుమార్

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం లో భారతీయ జనతా పార్టీ కూనవరం మండల పార్టీ అధ్యక్షులుగా రెండవసారి కరక పవన్ కుమార్ నీ ఈరోజు భీమవరంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య జిల్లా ఎన్నికల ఆర్వో నోముల రామారావు మండలంలోని క్రియాశీల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు .నరేంద్ర మోడీ గారి నాయకత్వం ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి చేస్తున్న కృషిని మండలంలోని ప్రతి ఇంటికి చేరవేసి పార్టీ అభివృద్ధికి మండల అభివృద్ధికి బిజెపి కార్యకర్తలు కలిసి పనిచేస్తామని పిలిపు ఇచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు నోములు సత్యనారాయణ, తూష్టి విజయ, పల్లంటి చిట్టిబాబు, తుర్లపాటి కృష్ణార్జున రావు, నారాయణ, ఎడ్ల వెంకన్న బాబు, పసుపులేటి ఏడుకొండలు, బెల్లం వెంకన్న, బుడుగుల కొండయ్య,బొగ్గ రమేష్,పాయం గంగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



### జమాల్ ఖాన్ చారిటేబుల్ ట్రస్ట్ అద్వర్యం లో నిర్వహించిన
## సీజన్ 1 కప్ ను సొంతం చేసుకున్న కుమ్మూరు





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**

అల్లూరి జిల్లా చింతూరు డివిజన్ కేంద్రం లో జెకెసిటి ఆధ్వర్యంలో సీజన్ 1 కప్ నిర్వహించారు. ఈ టోర్నిలో సుమారు 72జట్లు పాల్గొనగా తుది సమరానికి బ్లూ స్టార్ చింతూరు – కుమ్మూరు జంపు లేవన్ జట్లు చేరుకున్నాయి. టాస్ గెలిచి కుమ్మూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదటి బ్యాటింగ్ చేసిన చింతూరు బ్లూ స్టార్ జట్టు నిర్నిత 15ఓవర్ల మ్యాచ్ లో పది వికెట్లు కోల్పోయి 57 పరుగులు చేసింది. బ్యాటింగ్ లో కరీం 16,నాగు 12 పరుగులుచేయగా కుమ్మూరు జంపు లెవెన్ బౌలర్ వెంకీ, అశోక్ చెరో మూడు వికెట్లు తీసుకోగా కన్నారావు రెండు వికెట్లు తో రాణించారు. అనంతరం లక్ష్యచేదనకు దిగిన కుమ్మూరు జంపు లెవన్ జట్టు 10ఓవర్ల కు నాలుగు వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసి విజయం సాధించింది. బ్యాటింగ్ లో నవీన్ 31పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. విన్నర్ రన్నర్ జట్లకు ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అభినందనలు తెలిపారు.

### జమాల్ ఖాన్ చారిటీ ట్రస్ట్ ద్వార దహన సంస్కారానికి
## 3000 రూపాయలు వితరణ

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :**




అల్లూరి సీతరామరాజు జిల్లా,కూనవరం మండలంలోని మేజర్ పంచాయతీ పరిధిలో యడ్ల పెంటయ్య భార్య సరస్వతి (43) అనారోగ్య కారణంతో మృతి చెందిన సమాచారం గ్రామ పెద్దల ద్వారా జెకె ట్రస్ట్ సభ్యులకు తెలియడంతో వారు మన ప్రాంత ఆపద్బాంధవుడు అయిన జమాల్ ఖాన్ ట్రస్ట్ ఫౌండర్ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ గారికి తెలియజేయడంతో వారు స్పందించి దహన సంస్కారాల నిమిత్తం మూడువేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు జెకె ట్రస్ట్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం గురువు ఎండి సద్దాం, జెకె ట్రస్ట్ సభ్యులు ఎస్ డి సుఫీ, ఎస్.కె రసూల్, ముస్లిం కుల పెద్ద షేక్ అహ్మద్ బాషా,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

### అంత్యక్రియల సహాయార్థం
## జెకెసిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**- దాతృత్వం చాటిన ఆయుర్వేద వైద్యులు డా.జమాల్ ఖాన్**

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**




మండలంలోని గొమ్ముకొత్తగూడెం గ్రామంలో ఉయక రాంప్రసాద్ , గంగారం గ్రామంలో మర్మం విజయ్ అనారోగ్య కారణాల రీత్యా మరణించారు. దాంతో వారిరువురిది చాలా నిరుపేద కుటుంబాలని స్థానికుల ద్వారా ఈ విషయాలను తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ మరణించిన కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.3 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు మృతుల కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పుట్టి రమేష్ బాబు, కణితి మధు, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వరు, ముత్తయ్య గుత్తా వెంకన్న, పంద రమాదేవి, రాము, ఉయిక. సున్నం శివాజీ, జెకెసిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయల పట్ల అవగాహనా పెంచుకోవాలి

**"డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్న మాణిక్యం**





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**

చింతూరు మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కళాశాలలో నిర్వహించడం వలన విద్యార్థులలో మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలగ డంతో పాటు మన జీవితాల్లో పండగల ప్రాముఖ్యత తెలుస్తుందన్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో కుల, మత ప్రాంత బేధాలు లేకుండా ప్రతీ ఒక్కరు ఆనందోత్సాహలతో మూడురోజులు జరుపుకొనే పండగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగవళ్ళులు, మేహింది, కేశాలంకరణ, సాంప్రదాయ వస్త్ర ధారణ, ఖో-ఖో, కబడ్డీ, మ్యూజికల్ చైర్ వంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. అధ్యాపకులు విద్యార్థులు కలిసి కళాశాలలో బోగిమంటలు వేసారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్, జి వెంకటరావు, ఆర్సిహెచ్ నాగేశ్వరరావు, జి.హారతి, డాక్టర్ వై పద్మ, కె.శకుంతల, యస్. అప్పనమ్మ, కె.శైలజ, యన్. రమేష్, జి సాయికుమార్, బి.శ్రీని వాసరావు, మూర్తి, సంగం నాయుడు, సినయ్య ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విధ్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కేసులే...!

**- నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవు**
**- ఎటపాక సీఐ ఎం.కన్నపరాజు హెచ్చరిక**

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**

సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు చర్యలు చేపట్టారు. ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలను నియంత్రించేందుకు మండల, గ్రామ స్థాయిలో టీములను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించామని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నపరాజు తెలిపారు. మండలంలో ఎక్కడ అయినా కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అం దిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసు కుం టామని సీఐ కన్నపరాజు తెలిపారు. బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయటానికి తమ సిబ్బందితో సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. గత సంవత్సరంలో కోడి పందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేస్తా మన్నారు. కోడి పందేల నిర్వహణ, నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కన్నపరాజు తెలిపారు.



## మద్యం వ్యాపారులను రాజకీయాల్లోకి లాగొద్దు




- మార్జిన్ 20 శాతం అనుకుని వేలంలో పాల్గొన్నాం
- నష్టాల్లో ఉన్నాం
- ఇలా అయితే షాపులుమూసెయ్యా ల్సిందే
- రూపాయి తీసుకోకుండా ఎమ్మెల్యే సహకరిస్తున్నారు
- కమిషన్లు ఇస్తున్నామనడం దారుణం..
- అయినా నష్టాల్లో ఉంటే ఎలా సాధ్యం
- వైన్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం 20 శాతం మార్జిన్ ఇస్తామంటేనే మద్యం దుకాణాలకు టెండర్లు వేసామని, ఇప్పుడు ప్రభుత్వం 10 శాతం మాత్రమే మార్జిన్ ఇవ్వడంతో మద్యం దుకాణాల నిర్వహణ కష్టతరంగా మారిందని తూర్పు గోదావరి జిల్లా వైన్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేసారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14.5 శాతం మార్జిన్ ఇస్తామని ప్రకటించారని అలా ఇస్తే తమ వ్యాపారం మరింత నష్టాల్లోకి వెళ్లకుండా కాపాడు కునే ందుకు అవకాశం ఉంటుందన్నారు. ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి కృష్ణ, నగర అధ్యక్షుడు కొత్తపల్లి బాలు మాట్లాడారు. గత మూడు నెలల కాలంగా 15 నుంచి 20 లక్షల మేరకు నష్టం వచ్చిందని, ఆ పరిస్థితి ఇలాగే కొన సాగితే తాము దుకాణాలు బంద్ చేయడానికి కూడా సిద్ధమని స్పష్టం చేసారు. మద్యం వ్యాపారంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలతోనూ స్నేహ బంధంలో ఉంటారని దయచేసి వారిని రాజకీయాల్లోకి లాగవద్దని విజ్ఞప్తి చేసారు. తాము ఎవరికి డబ్బులు ఇవ్వడం లేదని, ఇచ్చే పరిస్థితుల్లో కూడా తాము లేమని వెల్లడిరచారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు కమిషన్లు ఇస్తున్నామంటూ మాజీ ఎంపీ ఆరోపించడం అర్థరహితమని కొట్టిపారేశారు.

అసలే నష్టాల్లో ఉంటె కమిషన్లు ఎలా ఇస్తామని వారు ప్రశ్నిం చారు. మీ రాజకీయ లబ్ది కోసం తమను రాజకీయ వివాదాల్లోకి లాగవద్దని వారు హితవు పలికారు. నిజానికి రూపాయి లంచం లేకుండా ఎమ్మెల్యే తమకు సహరిస్తున్నారని చెప్పా రు. గత 25-30 ఏళ్లుగా లిక్కర్ వ్యాపారంలో ఉన్నా మని, ఎవరు అధికారంలో ఉంటె వారి దగ్గరకు వెళ్లి తమ గోడు చెప్పుకోవడం సహజమని వారు పేర్కొన్నారు. ఈ వ్యాపారంలోకి రాజకీయ పార్టీ నేతల అనుచరులు రాకూడదని ఈ వ్యాపారంలోకి రాకూడదని ఎక్కడా లేదని వారు పేర్కొంటూ, ఒకవేళ వచ్చినా సరే, వ్యాపార రీత్యా అందరూ ఒకటిగానే ఉంటామని వారు ఒక ప్రశ్నకు సమా ధానంగా స్పష్టం చేసారు. నష్టాల గురించి చెప్పడంతో 14.5 శాతం మార్జిన్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చా రని అయితే ఇంకా జీవో రాలేదని వారు పేర్కొన్నారు. జీవో వస్తే లాభాలు లేకున్నా నష్టపోకుండా ఉంటామని వారు చెప్పారు. ఒకవేళ జీవో రాకపోతే తమ వ్యాపారాలు గత్యం తరం లేక మూసెయ్యాల్సిందేనని వారు ఆవేదన చెం దారు. మీడియా సమావేశంలో మేకా రమే ష్, గంటా స్వరూప్, ఆకులశ్యాం,పి రామకృష్ణ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

### డా.పాల్ రాజ్ ఇంజినీరింగ్ కాలేజీలో
## ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సంబరాల్లో పాల్గొన్న కళాశాల యాజమాన్యం , విద్యార్థులు**
**ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా సంక్రాంతి ముగ్గులు , భోగిమంటలు**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :**

మండల పరిధిలోని లక్ష్మీదేవిపేటలో గల డా.పాల్ రాజ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను విద్యార్థులు, సిబ్బంది ఎంతో ఘనంగా జరుపు కున్నారు. ఈ వేడుకలలో సంక్రాంతి ముగ్గులు, భోగి మంటలతో ప్రారంభమయ్యాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాశాల చైర్మన్ వి.వరలక్ష్మి, సెక్రటరీ సి.జకరయ్య, కరస్పొండెంట్ వి.రాజశేఖర్, విద్యార్థులు, సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి పండగకు ప్రత్యేకమైన స్వీట్స్, గారెలు పంపిణీ చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.హతిరామ్ కూడా వేడుకల్లో పాల్గొని విద్యార్థులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వి.వరలక్ష్మి మాట్లాడుతూ "ఈ విద్యా సంవత్సరంలో తమ కాలేజీలో ప్లేస్మెంట్ డ్రైవ్ను నిర్వహించామని తెలిపారు. ఇందులో 50 మంది విద్యార్థులు ఎంపిక య్యారని పేర్కొన్నారు. టాప్ ఎం.ఎన్.సి కంపెనీల సహాకారంతో వచ్చే ఏప్రిల్ 2025లో మరో ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని ఆశిస్తు న్నామని ఆమె తెలియజేశారు. కాలేజీ అభివృద్ధి యాజ మాన్యం ప్రధాన లక్ష్యంగా ఉందన్నారు. అందుకే ప్రాం గణానికి సంబంధించిన ఏ విషయంలోనూ రాజీపడడం లేదన్నారు.

విద్యార్థులు, సిబ్బంది అం దరి సహకారంతో ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించినట్లు యాజమాన్యం వారు ప్రకటించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

సంక్రాంతి పండుగ సీజన్‌లో పర్ఫెక్ట్ గా ఫ్యామిలీ ప్రేక్షకులను అలరించేందుకు తెరకెక్కిన సిని మా సంక్రాంతికి వస్తున్నాం. ఇప్పటికే గేమ్ ఛేంజర్ హడావుడి మొదలయ్యింది. కానీ సినిమాకు అనుకున్నంత టాక్ రాలేదు. ఇక రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా తరువాత జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం.. గ్రాండ్ గా రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాపై క్రేజ్ ఊహించిన దానికంటే ఎక్కువగా కనిపిస్తోంది.



## సంక్రాంతికి వస్తున్నాం: బుకింగ్స్‌తో హీటెక్కించేలా..

దాకు మరికొన్ని గంటల్లో రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా తరువాత జనవరి 14న సంక్రాంతికి వస్తు న్నాం.. గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. అయితే ఈ సినిమాపై క్రేజ్ ఊహించిన దానికంటే ఎక్కువగా కనిపిస్తోంది. అనిల్ రావిపూడి సక్సెస్ ట్రాక్ అలాగే వెంకటేష్ ఫ్యామిలీ సెంటిమెంట్ బాగా కలిసొచ్చే అవకాశం అయితే ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కొక్కటిగా ఓపెన్ అవుతుండగానే టిక్కెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. సినిమాపై ఉన్న ఆసక్తి కారణంగా బుకింగ్స్ మొదలైనప్పటి నుండి థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. సంక్రాంతి పండుగ సీజన్‌లో పర్ఫెక్ట్ గా ఫ్యామిలీ ప్రేక్షకులను అలరించేందుకు తెరకెక్కిన సినిమా సంక్రాంతికి వస్తున్నాం. ఇప్పటికే గేమ్ ఛేంజర్ హడావుడి మొదలయ్యింది. కానీ సినిమాకు

అనిల్ రావిపూడి సక్సెస్ ట్రాక్ అలాగే వెంకటేష్ ఫ్యామిలీ సెంటిమెంట్ బాగా కలిసొచ్చే అవకాశం అయితే ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అడ్వాన్స్ బుకింగ్స్ ఒక్కొక్కటిగా ఓపెన్ అవుతుండగానే టిక్కెట్లు వేగంగా అమ్ముడవుతున్నాయి. సినిమాపై ఉన్న ఆసక్తి కారణంగా బుకింగ్స్ మొదలైన ప్పటి నుండి థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ప్రీ-రిలీజ్ బిజినెస్ కూడా సినిమాపై ఉన్న అంచనాలను సూచిస్తోంది. 50 కోట్ల కంటే తక్కువ బ్రేక్ ఈవెన్ తో ఈ సిమిమా మార్కెట్ లోకి రానుంది. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, శాటిలైట్ హక్కుల ద్వారా కూడా చిత్ర బృందం మంచి ఆదాయాన్ని సాధించిందని సమాచారం. ఈ క్రేజ్ కొనసాగితే, తొలి రోజునే వసూళ్ల పరంగా కొత్త రికార్డులు నెలకొల్పడం ఖాయం.

## శ్రేయా ధన్వంతరి ఆకర్షణీయమైన లుక్

శ్రేయా ధన్వంతరి హిందీ చిత్ర పరిశ్రమలో చెప్పుకోదగ్గ ప్రతిభ గల నటి. ఆమె తన ప్రభావ వంతమైన ప్రదర్శనలు మరియు ఆకర్షణీయమైన ఉనికికి ప్రసిద్ధి చెందింది. తన నటనా నైపుణ్యానికి మించి, శ్రేయ కూడా గ్లామరస్ దివా. ఈ నటి సోషల్ మీడియాలో అద్భుతమైన చిత్రాలు మరియు వీడియోలను పంచుకోవడం ద్వారా తన అభిమానులను ఎంగేజ్ చేసింది. ప్రము ఖ వెబ్ సిరీస్ ది ఫ్యామిలీ మ్యాన్‌లో జోయా పాత్రతో శ్రేయ శాశ్వతమైన ముద్ర వేసింది. స్కామ్ 1992వ సిరీస్‌లో ఇన్వెస్టి గేటివ్ జర్న లిస్ట్ సుచేతా దలాల్ పాత్ర పోషించి నందుకు ఆమె విస్తృతమైన ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం, శ్రేయ తన బీచ్‌వేర్‌లో చక్కదనం ప్రసరిస్తూ, తగిన సెలవు తీసుకుంటోంది. వదు లుగా ఉండే జుట్టు మరియు చిరునవ్వుతో ఆమె మెరుస్తున్న ప్రదర్శన, ఆమె అప్రయత్నమైన ఆకర్షణ మరి యు శక్తివంతమైన శక్తిని ప్రతి బింబిస్తుంది. వృత్తిరీత్యా శ్రేయకు తెలుగు సినిమాతో అనుబంధం ఉంది. స్నేహ గీతంలో హీరో యిన్‌గా అరంగేట్రం చేసిన ఆమె జోష్‌లో నాగ చైతన్య స్నేహి తురాలిగా కనిపిం చింది. ఆమె కుటు ంబం తెలుగు మా ట్లాడినప్పటికీ, వా రు ముంబైలో స్థిరపడ్డారు. ఆమె వ్యక్తిత్వానికి ప్రత్యేక మైన సాంస్కృతిక స వే ్మ ళ నా న్ని జోడించారు. ఆమె ప్లాట్‌ఫార మ్‌లలో మెరు స్తూనే ఉన్నందున అభిమానులు ఆమె రాబోయే ప్రాజెక్టుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## బాధలోనూ ఫన్ ఉంటుంది : సమంత



స్టార్ హీరో సమంత గత ఏడాది మయో సైటిస్ వ్యాది కారణంగా చాలా బాధ పడ్డ విషయం తెల్సిందే. ఏకంగా ఏడాది కాలం పాటు ఆమె షూటింగ్స్‌కి దూరంగా ఉంది. ఆమె నటించిన సినిమాలు ఈ మధ్య కాలంలో పెద్దగా రావడం లేదు. చాలా కాలం క్రితమే నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2024లో ప్రేక్షకులను పెద్దగా ఎంటర్‌టైన్ చేయని సమంత 2025లో మాత్రం రెండు మూడు సినిమాలతో రావాలని చాలా పట్టుదలతో ఉంది. ఇప్పటికే ఆమె కొన్ని సినిమాలు కమిట్ అయ్యి షూటింగ్స్ సైతం చేస్తుంది. కానీ ఆమెను వరు సగా అనారోగ్య సమస్యలు వేధిస్తున్న కారణంగా ఈ ఏడాదిలో ఆమె అనుకున్న టార్గెట్ రీచ్ అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నా యి. హీరోయిన్‌గా సమంతకు మంచి డిమాండ్ ఉంది. అయినా ఆమె వరుస సినిమాలు చేయడం లేదు. లేడీ ఓరియంటెడ్ సినిమాలను ఆచితూచి ఎంపిక చేసుకుంటుంది. వెబ్ సిరీస్‌లపై ఆసక్తి ఎక్కువగా చూపి స్తుంది. తాజాగా ఈమె చికెన్ గున్యా సమస్యతో బాధ పడుతు న్నట్లు చెప్పుకొచ్చింది. మెల్ల మెల్లగా ఆ జబ్బు నుంచి సమంత బయట పడుతోంది. ఆ విషయాన్ని స్వయంగా సమంత చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఎప్పటి లాగే తన హెల్త్ అప్‌డేట్‌ను ఇచ్చిన సమంత చికెన్ గున్యా నుంచి కోలుకోవ డం కోసం వర్కౌట్‌లు చేస్తున్నట్లు చెప్పుకొచ్చింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్ల నొప్పులను పోగొట్టు కోవడం కోసం చేస్తున్న ప్రయత్నం లోనూ ఫన్ ఉంది అంటూ ఈమోజీలను షేర్ చేసింది.

## నేడు ఉత్సవ్ రన్‌ను ప్రారంభించనున్న మంత్రి సుభాష్


**మూడు రోజుల సంక్రాంతి ఉత్సవ్- 2К25 ఏర్పాట్లు సిద్ధం**

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్** : సంక్రాంతిని పురస్కరించుకొని మన రాష్ట్ర కార్మిక శాఖా మంత్రివర్యులు వాసం శెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మ కంగా నిర్వహించబోతున్న సంక్రాంతి ఉత్సవ్ 2К25 సంబరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రేపు ఉదయం 8 గంటలకు ఆదివారం ఉత్సవ్ రన్ ను రామచంద్రాపురంలోని ఆర్డీవో కార్యాలయం దగ్గర నుంచి ప్రారంభమవుతుందని మంత్రి సుభాష్ వారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఉత్సవ్ రన్‌ను మంత్రి సుభాష్ పచ్చ జెండా ఊపి ప్రారంభించి, అందరినీ ఉత్సాహపరుస్తూ ఈ పరుగులో పాల్గొంటారు. ఉత్సవ్ రన్ ప్రారంభ సూచికగా విఎస్ఎం కళాశాల ప్రాంగణంలో మంత్రి సుభాష్ హాట్ ఎయిర్ బెలూన్లను గాలిలోకి ఎగురవేసి,సంక్రాంతి ఉత్సవ్ 2К25 సంబరాలను ప్రారంభం చేస్తారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం నియోజక వర్గంలోని క్రీడాకారులు,యువతీ యువకులు, మహిళలు, పిల్లలు, కార్యకర్తలు,కూటమి నాయకులు, అధికారులు, మీడియా ప్రతినిధులు ఈ ఉత్సవ్ రన్‌లో ఉత్సాహంగా పాల్గొని ఆరంభ వేడుకలను విజయ వంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వారి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

## గోకులం షెడ్డును ప్రారంభించిన ఆర్డీఓ శ్రీకర్..ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయపురం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన గోకులం షెడ్డును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు, ఆర్డీఓ శ్రీకర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తా

**గ్రామాల అభివృద్ధికి, పాడి పరిశ్రమకు మరింత చేయూతనివ్వడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది**

**రాయవరంలో సి.సి.రోడ్లు, గోకులం షెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ**

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: మండపేట నియోజవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నిల పాలన్న లక్ష్యంతో పనిచేస్తామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు ఆధ్వర్యంలో శనివారం సుమారు 60 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మంజూరైన 12 లక్షల రూపాయలతో నిర్మించిన 5 మినీ గోకులం షెడ్లు, 10 లక్షల రూపాయలతో ఐటీసీ సంస్థ మరియు గ్రామ పెద్దల సహకారంతో మెయిన్ పాఠశాలలో నిర్మించిన విద్యార్థుల భోజనశాల భవనమును ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ పెద్దఎత్తున నిధుల కేటాయిస్తోందని, గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యంచేసి సర్పంచ్‌లను భిక్షాటన చేసేలా చేస్తే నేటి ఎన్డీఏ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి నిచ్చిందన్నారు. గ్రామాల ప్రగతే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలను ప్రగతిబాటలో నడిపేందుకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయాలన్న సంకల్పంతోనే పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం స్థానిక చంద్రిక రైస్ మిల్లు, లక్ష్మీ గణపతి రైస్ మిల్లు యాజమాన్యం సహకారంతో 200 కేజీలు బియ్యాన్ని రాయవరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ముందుగా మెయిన్ రోడ్డు వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే వేగుళ్ళ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అరపంచారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వెలుగుబంట్ల గోపికృష్ణ, నల్లమిల్లి రాజేష్ రెడ్డి, పర్వతిని మణిదీప్, టేకుమూడి గణేష్, మల్లిపాల గోవిందు, తాడి రామచంద్రారెడ్డి, వల్లూరి శ్రీను, చల్లా సత్యనారాయణ, కామన సురేష్, దేవిశెట్టి కోటేశ్వరరావు(చిన్ని), దేవిశెట్టి కరుణకుమార్, ఎంపీపీ నాడు వెంకటరమణ, సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ, బేరా దుర్గాప్రసాద్, పేకేటి కోటేశ్వరరావు, కర్రీ దుర్గాప్రసాద్, నేతల సురేష్, నూలు వీర వెంకట సత్యనారాయణ, ఇందుగుమిల్లి అరుణ కుమార్, కేతా శ్రీను, లొల్ల గ్రామ సర్పంచ్ చాట్రాతి రాంబాబు, నదురుబాధ ఎంపీటీసీ ఉండవల్లి సుబ్బారాయుడు, లొల్ల ఎంపీటీసీ వైట్ల సతీష్, వి.సావరం తెదేపా



నాయకులు, కోనసీమ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పిల్లి గణేష్, కూరకాళ్ళపల్లి గ్రామ తెదేపా బిసి నాయకులు కాదా ప్రభాకర్ రావు, చెల్లూరు గ్రామ మాజీ వైస్ ఎంపీపీ దేవు శ్రీను, రాయవరం మండలం లోని ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీవో ఎం కీర్తి స్పందన, పంచాయతీరాజ్ డిఈ వి రామనారాయణ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో జే సుధారాణి, పంచాయతీ కార్యదర్శి ఎన్ ధనలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంజిఎన్ఆర్ జిఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇచ్చిన హామీని నిలబెట్టుకుని కమ్యూనిటీ హాల్ నిర్మించాలని రాయవరం గ్రామ మాదిగ పెద్దలు రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేగుళ్లను గ్రామ మాదిగ పెద్దల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు రాయవరం గ్రామ మాదిగ పేటలో సుమారు 300 కుటుంబాలు నివాసం ఉంటున్నామని ఆ పేటలో శుభకారులు జరిగించుకోవడానికి అనువైన స్థలాలు ఉన్న అక్కడ సరైన వసతు లేక ఎవరి ఇంట్లో ఏ శుభకార్యం జరిగిన నడిరోడ్డు మీదనే బిందు కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని, 2019లో శంకుస్థాపన చేసి మరొక పర్యాయం నన్ను గెలిపిస్తే మీకు కళ్యాణమండపం కట్టేస్తారని మాకు వాగ్దానం చేశారని అన్నారు. అయితే అప్పటి ప్రభుత్వం వేరే నందున మిమ్మల్ని సంప్రదించలేదని ఇప్పుడు 2024 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి తరుపున అభ్యర్థిగా ఎమ్మెల్యేను అత్యంత మెజారిటీతో గెలిపించుకున్నామన్నారు. మీరు గతంలో చేసిన వాగ్దానం మేరకు మాకు ముందు నుండి ఉన్న కమిటీ హాల్ భవనాన్ని పునః వ్యవస్థికరించి వాటర్ లైనింగ్ పనులు చేయించి, కమ్యూనిటీ హాల్ ముందు ఉన్న స్థలంలో ఓపెన్ టాప్ రేక్షట్లు వేయించుటకు అవసరమైన నిధులు మంజూరు చేయించి శుభకార్యాల విషయంలో మేము ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ఉపశమనం కలిగించాలని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తానని దళితువాడ మాదిగ పెద్దలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవిల్లి రాంబాబు, గ్రామ సర్పంచ్ చంద్రమళా రామకృష్ణ, వార్డు మెంబర్ లంక చందు, గ్రామ పెద్దలు మందపల్లి నాగేష్, చంద్రమౌళి యాకోబు, మచ్చ లాజరు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలను కేరళ తలపించే మాదిరిగా ఔత్సాహిక క్రీడలు



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి తీరాన ప్రకృతి రమణీయతతో అలరించే కోనసీమ ప్రాంత సంక్రాంతి సంబ రాలను కేరళ తలపించే మాదిరిగా ఔత్సాహిక క్రీడాకా రులను మరింత ప్రోత్సహించే విధంగా క్రీడా స్ఫూర్తితో ఈత లు పడవల పోటీలు నిర్వ హించడం జరుగుతోదని స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆత్రే యపురం వద్ద స్థానిక శాసనసభ్యు లు బండారు సత్యానందరావు సారథ్యంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం బొబ్బ లంక - అమలాపురం పెద్ద కాలువలో ఈతల పోటీలు పడవల పోటీలను పార్లమెంట్ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అంత రించిపోతున్న క్రీడలకు పూర్వ వైభవం తీసుకుని రావాలని ఆకాంక్షలకు అను గుణంగా స్థానికంగా ఈ పోటీలు నిర్వహించ డం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడ పోటీల్లో పాల్గొని క్రీడా ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు రాష్ట్ర ము ఖ్యమంత్రి ఆలోచనకు ఆశయాలకు అనుగుణంగా సనాతన సాంస్కృతి సాంప్ర దాయ క్రీడలను ప్రోత్సహించే దిశగా ఈ పోటీలు నిర్వ హి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ పి శ్రీకర్, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కరుటూరి నరసింహారావు,డి రామకృష్ణ ఏ రామకృష్ణ కె వి సత్యనారాయణ రెడ్డి ము దునూరి వెంకటరాజు ఎంపీడీవో వెంకటరమణ తాసిల్దార్ టీవీ రాజేశ్వరరావు ఆర్గనైజర్ దండు శివ తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com